# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 | సంపుటి: 22 | సంచిక: 133 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


# పట్టణాలకు రూ. 17 వేల కోట్లు

## రెండేండ్లలోనే ప్రజా ప్రభుత్వం రికార్డు

**130 మున్సిపాలిటీల్లో 3,994 పనులు.. మున్సిపల్ శాఖలో కీలక సంస్కరణలు**

**మున్సిపల్ మంత్రిగా ముఖ్యమంత్రి స్పెషల్ ఫోకస్**

*ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో ని అన్ని నగరాలు, పట్టణాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలకు వివిధ పథకాల ద్వారా రూ. 17,472.22 కోట్లు విడుదల చేసింది. వీటితో దాదాపు 3,994 అభివృద్ధి పనులు చేపట్టింది. రోడ్లు రహదారుల నిర్మాణం, వరద నిర్వహణ నియంత్రణ పనులు, , చెరువులలో కాలుష్యాన్ని అరికట్టడం, కాలనీలు, బస్తీల్లో సౌకర్యాలు కల్పించడం, పబ్లిక్ పార్కులు, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఈ నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పురపాలక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.*

- హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నినాదం)




మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం ప్రత్యేక చొరవ చూపటంతో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ శాఖలో సంస్కరణలు చేపట్టారు. పరిపాలన సౌలభ్యంతో పాటు అన్ని పట్టణాల అభివృద్ధి, మెరుగైన పౌర సేవలు, పర్యవేక్షణ కు వీలుగా సంస్కరణలు అమల్లోకి తెచ్చారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఒకే శాఖగా ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (MAUD)ని రెండుగా విభజించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ లో ఉన్న జీహెచ్ ఎంసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అర్బన్ విభాగంగా ఏర్పాటు చేసి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించారు. కోర్ అర్బన్ ఏరియా వెలుపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మరో విభాగంగా ఏర్పాటు చేసి మరో సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించారు.

హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలను అభివృద్ధి చేయాలనే భవిష్యత్తు ఆలోచనలతో ముఖ్యమంత్రి స్వయంగా ప్రణాళికలు తయారు చేయించారు. 2019 నుండి పెండింగ్‌లో ఉన్న స్టాంప్ డ్యూటీ నిధులు రూ. 996.27 కోట్లను పట్టణాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. గతంలో రాష్ట్ర వాటా నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వాటాను వెంటవెంటనే విడుదల చేస్తుండటంతో, ఇంత కాలం పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యాయి. రాష్ట్రాల ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం (SASCI) పథకం కింద అవసరమైన కీలక సంస్కరణలను ప్రభుత్వం పూర్తి చేసింది. దాంతో సంస్కరణల అనుసంధాన సహాయంగా రూ. 1,698 కోట్ల నిధులను పొందేందుకు తెలంగాణ అర్హత సాధించడం విశేషం.



# ప్రభుత్వం మనది.. అధికారం మనది

## అభివృద్ధి చేసేది కూడా మనమే

- ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని నేనే
- ఏప్రిల్ నుంచి మరోవిడత ఇండ్ల మంజూరు ప్రారంభం
- కాంగ్రెస్ గెలుపే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

4

## పేదోడి ఇల్లు కాదు... కాళేశ్వరం కమీషన్లే ముఖ్యం

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పై మంత్రి పొంగులేటి తీవ్ర విమర్శలు

2



5

# కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

- తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం
- కరీంనగర్‌కు రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తాం
- కరీంనగర్ వరంగల్ జంట నగరాల అభివృద్ధికి ప్రత్యేక కృషి
- గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తాం
- టెంపుల్ టూరిజం పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం
- ధర్మపురి కొండగట్టు దేవాలయాలను అభివృద్ధి చేస్తాం
- చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు నిరుద్యోగ యువత విద్యార్థులు మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం రోజున ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన సీఎం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

- కరీంనగర్, ఫిబ్రవరి 5(నినాదం)

# పన్నెండేళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 5(నినాదం):** తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస ...మిగతా 4లో



# తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి

## పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

## సిరిసిల్ల ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎపుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు.

4

- రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 5 (నినాదం)




# అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

## యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా

ప్రైవేటు రంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత ఢిల్లీ–రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు.

4

- న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (నినాదం)

## కాంగ్రెస్ రెండేళ్లలో మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే

- బీజేపీని గెలిపించిన వెంటనే రూ.500 కోట్లు తెస్తా
- హుజురాబాద్ జమ్మికుంట రూపు రేఖలు మారుస్తా
- బిజెపి అభ్యర్థులచే ప్రతిజ్ఞ చేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

7

## మేఘాలయ బొగ్గుగనిలో పేలుడు

### పదిమంది కూలీల దుర్మరణం

4



మేఘాలయలో బొగ్గుగనిలో గురువారం భారీ ప్రమాదం జరిగింది. అందులో పేలుడు సంభవించడంతో 10 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. - షిల్లాంగ్, (నినాదం)

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా... దేశం పరుగులు

## రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్

- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ
- విపక్షాల నిరసనలు... నినాదాలు.. చివరకు వాకౌట్



వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి.

5

- న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 (నినాదం)

# గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

## సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం

4

# పేదోడి ఇళ్లు కాదు... కాళేశ్వరం కమీషన్లే ముఖ్యం

**అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి తీవ్ర విమర్శలు**





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 5(నినాదం):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అశ్వారావుపేటలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలు చేశారు. గత పదేళ్ల పాలనలో పేద వాడి సొంతింటి కలను అప్పటి కేసీఆర్ ప్రభుత్వంతుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు. కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం ప్రచార సభలో మంత్రి మాట్లాడుతూ.. "పేదవాడి ఆత్మగౌరవమైన సొంతింటి నిర్మాణం కన్నా, తమ జేబులు నింపుకోవడానికే గత పాలకులు మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమీషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే దానికి ప్రాధాన్యత ఇచ్చారు" అని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్ల కేటాయింపులు జరిగాయని గుర్తు చేశారు. దొరల పాలన వర్సెస్ పేదల పాలన "నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు.

**ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు!**

అశ్వారావుపేట అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మంత్రి హెచ్చరించారు. రూ.230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సర్వే నంబర్లు 911, 1228 తదితర దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యతను రెవెన్యూమంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. మొన్నటి ఫలితాలే మళ్లీ రిపీట్ అవుతాయి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికి 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# తెలుగు- హిందీలో విద్యార్థుల ప్రతిభకు పరీక్షలు

**నిర్వహించిన విద్యాశాఖ అధికారి...**



**ఆర్మూర్, ఫిబ్రవరి 5( నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ విద్యా వనరుల కేంద్రంలో గురువారం రోజున తెలుగు- హిందీ భాషలలో విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. మోర్తాడ్ మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో నుండి ఇద్దరు విద్యార్థుల చొప్పున ఎంపిక చేసి విద్యార్థులకు విద్యా వనరుల కేంద్రంలో హిందీ,తెలుగు భాష పై పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ సర్టిఫికెట్లను మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డీ.కే. జగదీశ్వర్, అన్ని పాఠశాలల తెలుగు హిందీ విద్యా బోధన చేసే ఉపాధ్యాయులు, ఎమ్మార్పీలు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## జాతీయ బీసీ యువజన సంఘం నగర అధ్యక్షునిగా బట్టు సాయి ప్రసాద్ రాజు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం):** జాతీయ బీసీ యువజన సంఘం నిజామాబాద్ నగర అధ్యక్షునిగా బట్టు సాయి ప్రసాద్ రాజు నియామకం అయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామ్‌బాబు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని గీత భవనంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ బొబ్బిలి నరసయ్య ముఖ్య అతిథిగా హాజరై , సాయి ప్రసాద్ రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బొబ్బిలి నర్సయ్య , నాగరాజు, శ్యాం బాబు మాట్లాడుతూ... జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్టు తెలిపారు. బీసీవాదాన్ని బలపర్చేందుకు కృషి చేయాలని సూచించారు. నగరంలో నూతన కమిటీలు వేసి, సంఘ నిర్మాణం చేయాలని మార్గ నిర్దేశం చేశారు. స్వచ్ఛందంగా బీసీ సంఘంలో చేరిన అందరినీ అభినందించారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, బీసీ జేఏసీ కో చైర్మన్లు ఎండల ప్రదీప్, కరిపె గణేష్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్, బీసీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## 11న ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం):** జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈనెల 11న బుధవారంఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తు న్నట్లు రిటైర్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈశిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటిఆసుపత్రి,ఎనుగొండ,మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## మధిర అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసిన డిప్యూటీ సీఎం

తెలంగాణ రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**మధిర, ఫిబ్రవరి 5 (నినాదం):** 50 సంవత్సరాలకు సరిపడా మధిర అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేశారని మధిర పత్రికా విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రసంగించారు. అభివృద్ధిని కోరుకునే ప్రజలు ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో టీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించమని పత్రిక ముఖంగా ప్రజలను కోరుతున్నారు. ఈ పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్ష**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి5 (నినాదం):** అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా అధికారులతో, సీఎంఓ కార్యాలయం నుంచి హాజరైన భద్రతా విభాగం అధికారులతో కలిసి గురువారం తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్పల్లి మండలం బర్ధిపూర్ శివారులో ఏర్పాటు చేసిన బహిరంగసభాస్థలి ప్రాంగణం,హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను నిశితంగా పరిశీలన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ కు ఎలాంటి అడ్డంకులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభకు వచ్చే వారి వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన ప్రదేశం లోనే వాహనాలు నిలిపేలా చూడాలన్నారు. సీఎం సభకువిద్యుత్ అంతరాయం తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, సభకు హాజరయ్యే వారికి తాగునీరు వంటి వసతులు కల్పిస్తూ, ప్రథమ చికిత్స సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అన్నారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీఎంఓ కార్యాలయ భద్రతా అధికారి మాధవరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, ప్రకాష్, మస్తాన్ అలీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# డిజిటల్ బోధనతో మెరుగైన ఫలితాలు

**అవగాహన కల్పించిన నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమాం**



**నాగర్ కర్నూల్: ప్రతినిధి ఫిబ్రవరి 5 (నినాదం):** డిజిటల్ బోధనతో మెరు గైన ఫలితాలు సాధించవచ్చని విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ అండ్ టెక్నాలజీపై పి ఎం శ్రీ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీఎం శ్రీ పాఠశాలలో పనిచేస్తున్న హెడ్మాస్టర్లకు మరియు టీచర్లకు డిజిటల్ టూల్స్ పై ట్రైనింగ్ ముగిసిందని. డిజిటల్ టూల్స్ గూగుల్ షీ ట్స్, డాక్స్లు స్లైడ్స్ రైటర్ ల లూమి సాఫ్టేర్ పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా. ఆయ న మాట్లాడుతూ జిల్లాలోని 27 పీఎంశ్రీ పాఠ శాలల్లో ఐసీటీ, ఏఐ ద్వారా విద్యాబోధన చే యాలన్నారు. ల్యాప్టాప్లు, ట్యాబ్లు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం శ్రీ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిది ద్దాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి ఎం.డి షర్ఫుద్దీన్ రిసోర్సుపర్సన్లు కృష్ణమోహన్, జహీర్, జంగయ్య, మహేష్ మరియు ఖలీల్, పీఎం శ్రీ పాఠశాలల నుంచి వచ్చిన తెలుగు, హిందీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు తప్పితే చర్యలు తప్పవు

**ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యం తగదు**

రికార్డుల నిర్వహణలో కట్టుదిట్టత అవసరం
డిఎంహెచ్వో డా. తుకారం రాథోడ్
పాల్వంచలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లకు దిశానిర్దేశం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి5(నినాదం):** జిల్లాలో ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు నమ్మకం పెంచే దిశగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. ఆరోగ్య కేంద్రాల్లో జరుగుతున్న నిర్లక్ష్యంపై ఇకపై రాజీ లేదని స్పష్టం చేస్తూ, పాల్వంచలోని మీటింగ్ హాల్‌లో మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య సూపర్వైజర్లకు పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డా. తుకారం రాథోడ్ మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల్లో హాజరు పట్టికలు, రోగుల రికార్డులు, మందుల పంపిణీ వివరాల్లో ఏ చిన్న తప్పిదం జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇచ్చే మందుల వివరాలు, దోసులు, చికిత్స విధానం అన్నీ మందుల చీటీల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. "రికార్డులే మీ పని తీరుకు అద్దం" అంటూ అధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రోగులకు సరైన చికిత్స అందించడమే కాకుండా, వారు ఏ మందు ఎందుకు తీసుకుంటున్నారు అనే విషయం కూడా వారికి తెలియజేయాల్సిన బాధ్యత వైద్యులదే అని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు కేవలం ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నారు. గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు లక్ష్యంగా అమలవుతున్న పథకాలు అర్హులందరికీ చేరేలా మెడికల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన సేవా కేంద్రంగా మారాలని స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణలో అలసత్వం, హాజరు విషయంలో నిర్లక్ష్యం, ప్రజలకు అందుబాటులో లేని వైద్యులు ఇకపై సహించబోమని స్పష్టమైన హెచ్చరిక ఇచ్చారు. అవసరమైతే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, లోపాలు తేలితే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కీలక పునశ్చరణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆరోగ్య సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్‌పై కలెక్టర్ ఆగ్రహం..

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 (నినాదం)** పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల పీహెచ్‌సీలో వైద్యుడు డాక్టర్ ప్రశాంత్ విధులకు నిర్లక్ష్యం వహించడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు., ప్రజల ప్రాణాలతో చెలగాటం ఏమిటని వైద్య సేవలు చేయలేకపోతే రాజీనామా చేసి వెళ్లండి, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. వెన్నచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల కోసం వచ్చే ప్రతి రోగికి పూర్తిస్థాయి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్‌పేషెంట్ వార్డు, ప్రసూతి విభాగం, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయా, మందులు సమయానికి అందుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. గర్భిణీలకు అవసరమైన వైద్య పరీక్షలు, ప్రసూతి సేవలు, చిన్నారులకు టీకాలు, సాధారణ రోగాలకు చికిత్స, అత్యవసర సేవలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. గ్రామీణ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు వారంలో నాలుగు రోజులు రావట్లేదని వైద్య పరీక్షలు నిర్వహిస్తలేరని, రోగులకు సరైన వైద్య సేవలు అందిస్తలేరని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, డాక్టర్ ప్రశాంత్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగం చేయడం ఇష్టం లేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని, వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ ప్రశాంత్ ను విధులనుంచి తొలగించాలని ఫోన్ ద్వారా డిఎంహెచ్వోను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించే వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట అధికారులు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ .. కేసులు నమోదు

**మనఇసుక వాహనంకు దరఖాస్తు చేసుకొని ఇసుకను తరలించుకోవాలి: ఎస్సై**



**ఆర్మూర్, ఫిబ్రవరి4( నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలంలోని కప్పల వాగు నుండి అక్రమంగా ఇసుకను రెండు ట్రాక్టర్ల ద్వారా వేల్పూర్ మీదుగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక రెండు ట్రాక్టర్లను పట్టుకొని తాసిల్దార్‌కు సమాచారాన్ని అందించి వాహనాలను సీజ్ చేసి, ట్రాక్టర్ డ్రైవర్లపై, ట్రాక్టర్ ల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు వేల్పూర్ మండల ఎస్సై,సంజీవ్ తెలిపారు. బుధవారం రోజున భీంగల్ మండలంలోని కప్పల వాగు నుండి అక్రమంగా రెండు ట్రాక్టర్లలో తరలిపోతుంటే వేల్పూర్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా, ప్రభుత్వ అనుమతి లేకుండానే, అక్రమంగా తరలిస్తున్నారని తెలుసుకొని అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని వేల్పూర్ ల ఎస్.ఐ. పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై, ప్రైవేట్ ఇళ్ళకు గాని, అభివృద్ధి పనులకు గాని, ఇందిరమ్మ ఇళ్లకు గాని ఇసుక అవసరం ఉన్నవారు మన ఇసుక వాహనం ద్వారా అప్లై చేసుకుని, అధికారుల అనుమతి పొంది ఇసుకను సరఫరా చేసుకోవాలన్నారు. అక్రమంగా ఇసుక తలిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్ ఐపీఎస్, తహసీల్దార్ సౌరబ్ శర్మ



**అశ్వాపురం ఫిబ్రవరి 5 (నినాదం)**మండల పరిధిలోని మిట్టగూడెం గ్రామంలో రేషన్ షాపును ట్రైనీ కలెక్టర్ ఐపీఎస్ , తహసీల్దార్ సౌరబ్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ పంపిణీ జరుగుతున్న విధానాన్ని పరిశీలించి, రేషన్ తీసుకుంటున్న లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రేషన్ షాపు ఇంచార్జ్ డీలర్ కొడాలి వెంకటేశ్వర రావు అందిస్తున్న సేవలను ట్రైనీ కలెక్టర్ అభినందించారు. అలాగే లబ్ధిదారులకు నిర్వాహకులు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

Altum® Credo Home Finance
**అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : ఫ్లోర్ నెం.7, కల్పతరు ఇన్ఫినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణె-411005, మహారాష్ట్ర (ఇండియా)

**అనుబంధము-4 - స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్") లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) (ఇకముందు రుణగ్రహీతలుగా రిఫర్ చేయబడును) నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు విధంగా సదరు చట్టంలోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుసుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా/ భౌతికంగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని మరియు ఆస్తితో జరిపే ఏవేని వ్యవహారములు దిగువ తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై వడ్డీకి సంబంధించి ACHFL చార్జీకి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు / రుణ ఖాతా నెం. | |
|---|---|
| 1. శివరాత్రి ఐలయ్య (రుణగ్రహీత) 2. శివరాత్రి మౌనిక (సహ-రుణగ్రహీత) Lan No: 1442040100018 | |
| సెక్యూర్డ్ ఆస్తి వివరణ | |
| వరంగల్ అర్బన్ జిల్లా, భీమదేవరపల్లి గ్రామం & మండలం వద్ద సర్వే నం. 273/ఏలో మొత్తం 174.77 చ॥గ॥లు (తత్సమానమైన 146.11 చ॥మీ॥ల) విస్తీర్ణములో 500.62 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ కలిగి మరియు 64.50 చ॥అ॥ల ప్లింత్ ఏరియాలో ఎల్ & బి తో మొత్తం కలిపి 565.12 చ.అ.లు, ఇం.నెం 3-53తో గల ఖాళీ ప్రదేశముతో ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: కస్తూరి కొమురయ్య ఇల్లు, పడమర: పల్లపు కొమురయ్య ఇల్లు, దక్షిణం: బిపి రోడ్డు, ఉత్తరం: శివరాత్రి సారయ్య ఇల్లు. | |
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | |
| 18.09.2025/ రూ. 6,90,168/- (రూపాయలు ఆరు లక్షల తొంభై వేల నూట అరవై ఎనిమిది మాత్రమే) | |
| ఎన్‌పిఎ తేది. 29.08.2025 | స్వాధీనతా తేది.03.02.2026 |
| రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు / రుణ ఖాతా నెం. | |
| 1. రట్ల కమల (రుణగ్రహీత) 2. రట్ల శంకర్ శంకర్ (సహ-రుణగ్రహీత) Lan No: S142202000015 | |
| సెక్యూర్డ్ ఆస్తి వివరణ | |
| నిజామాబాద్ జిల్లా, ముగ్పల్ మండలం, గుడి తండా గ్రామపంచాయతి పరిధిలో గుడి తండా వద్దగల 307.22 చ.గ.ల విస్తీర్ణ, గ్రామపంచాయతి నెం.5-110 గల ప్రస్తుతం ఉన్న ఖాళీ స్థలం (కూల్చివేసిన గుడిసె) యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఆర్.వసంత్ ఇల్లు, పడమర: ఆర్.అంభి ఇల్లు, దక్షిణం: ఎం.లక్ష్మణ్ ఇల్లు, ఉత్తరం: 12' వెడల్పు కామన్ లేన్. | |
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | |
| 07.11.2025/ రూ. 16,53,063/- (రూపాయలు పదహారు లక్షల యాభై మూడు వేల అరవై మూడు మాత్రమే) | |
| ఎన్‌పిఎ తేది. 29.10.2025 | స్వాధీనతా తేది.03.02.2026 |

**రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**
రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)ను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తి బహిరంగ వేలము/ టెండర్ల ద్వారా ఇకమీదట ఎప్పుడైన విక్రయించవచ్చును. మరియు అందువలన సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 6, 8 & 9 క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం: వరంగల్/ నిజామాబాద్, తెలంగాణ
తేది: 06.02.2026
సం/- అధీకృత అధికారి
అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

FINANCE BAJAJ **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై, పూణె రోడ్, అకుర్డి, పూణె-411035.
కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణె-అహ్మెద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూణె-411014, బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు, డి.నెం. 6 2 పి961, ఇండియన్ బ్యాంక్ పైన, బాలాజీ నగర్, జనగాం-506167. అధీకృత అధికారి వివరములు: పేరు: విష్ణు కైమల్, ఇ-మెయిల్: vishnu.kaimal@bajajfinserv.in, మొబైల్ నెం. +91 7972125519.

అనుబంధము - 4-ఎ (రూల్ 8(6) నిబంధనలు చూడుము)
**SARFAESI యాక్ట్, 2002 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") క్రింద స్థిరాస్తుల అమ్మకము.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ('బిఎఫ్ఎల్')కు తనఖాపెట్టగా మరియు చట్టంలోని నిబంధన క్రింద బిఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు క్రింద తెలిపిన బకాయి మొత్తం మరియు వర్తించు తదుపరి వడ్డీ, ఛార్జీలను మరియు ధరలు మొ॥గు॥ వాటితో కలుపుకొని వసూలు చేసుకొను నిమిత్తం చేసుకొని అట్టి ఆస్తులను స్వాధీనం అమ్ముతున్నారు.
దిగువ తెలిపిన వివరముల ప్రకారం బకాయి వసూలు కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, (రూల్స్)లోని రూల్ 8 & 9 క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలా" "ఏది ఎలా ఉందో అదే" మరియు "ఏదైతే ఉందో అది మొత్తం" ప్రాతిపదికన అమ్మబడును.

**ఇ-వేలం వివరములు**

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. బాబా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ మొహమ్మద్ జమీరుద్దీన్, నివాసం: 2-40, బచ్చన్నపేట, బచ్చన్నపేట, జనగాం, తెలంగాణ 506221, ఫోన్- 7989439190, ఇమెయిల్ ఐడి: mdzameeruddin11111@gmail.com ఇంకా ఇక్కడ కూడా నివాసం: 3-25, మెయిన్ రోడ్, బచ్చన్నపేట జిల్లా, జోగులాంబ గద్వాల్ 506221 ఇంకా ఇక్కడ కూడా నివాసం: డోర్ నెం. 2-60/1, సర్వే నెం. 598/బి, బచ్చన్నపేట గ్రా॥ & మం॥, జనగాం జిల్లా 506221. 2. రేష్మ రేష్మ కేరాఫ్ మొహమ్మద్ జమీరుద్దీన్, నివాసం: ఇంటి నెం. 2-60/1, 2వ వీధి, రామకృష్ణ పాఠశాల ఏరియా, బచ్చన్నపేట, బచ్చన్నపేట మం॥, జనగాం, తెలంగాణ 506221, ఫోన్- 7780643906, ఇమెయిల్ ఐడి: mdzameeruddin11111@gmail.com. 3. మొహమ్మద్ జమీరుద్దీన్ తండ్రి మొహమ్మద్ కాశిం, నివాసం: ఇంటి నెం. 2-60/1, 2వ వీధి, రామకృష్ణ పాఠశాల ఏరియా, బచ్చన్నపేట, బచ్చన్నపేట మం॥, జనగాం, తెలంగాణ 506221, ఫోన్- 7989439190, ఇమెయిల్ ఐడి: mdzameeruddin11111@gmail.com. |
| రుణ ఖాతా నెం. | PZ29PBS13919656 |
| 13(2) క్రింద చట్టబద్ధ డిమాండ్ నోటీసు తేది & మొత్తం | నోటీసు తేది: 12.06.2025 డిమాండ్ చేసిన మొత్తం రూ. 44,68,532/- |
| 05.02.2026 నాటికి రావలసిన బకాయి మొత్తం | రూ. 46,88,167/- (రూపాయలు నలభై ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట అరవై ఏడు మాత్రమే) |
| స్థిరాస్తి వివరణ | జనగాం జిల్లా, బచ్చన్నపేట గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 598/బి లో ఉన్న దామాషా వాటాతో పాటు కామన్ ఏరియాలు (ఏరియా విస్తీర్ణము 2722.50 చ॥అ॥లు) గల డోర్ నెం. 2-60/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి. వెంకటయ్య ఖాళీ స్థలం, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గంగరబోయిన లక్ష్మయ్య ఖాళీ స్థలం, దక్షిణం: బెడ్డీ వీరేశం ఖాళీ స్థలం. |
| రిజర్వు ధర INR | రూ. 44,88,176/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట డెబ్బై ఆరు మాత్రమే) |
| ధరావత్తు | రూ. 4,48,817/- |
| ఇ-వేలం తేది & సమయం | 23.02.2026న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| ధరావత్తు దాఖలుకు ఆఖరి తేది | 21.02.2026 |
| బిడ్డు పెంపుదల మొత్తం రూ. | రూ. 25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారములు | తెలియలేదు |
| ఆస్తి తనిఖీ తేది | తేది: 06.02.2026 నుండి 21.02.2026 వరకు ముందస్తు అనుమతితో ఏ పనిదినమునైన ఉ. 9.30 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు. |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఏదైనా కారణములతో షెడ్యూల్డ్ తేదీన వేలం నిర్వహించుటలో విఫలమైనచో సెక్యూరిటీలపై ఇంటరెస్ట్అమలు పరుచుటకు, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించబడును. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు https://bankauctions.in and https://www.bajajfinserv.in/auction-notices కు దయచేసి రెఫర్ చేయగలరు.
తేది: 05.02.2026
ప్రదేశం: పూణె
అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఫిబ్రవరి 6
శుక్రవారం 2026



# రోడ్లకు నిధులు మంజూరు చేయడంపై

# కూటమి నేతలు హర్షం

## ఎమ్మెల్యే రాజు కృషితోనే రోడ్ల అభివృద్ధి




బుచ్చియ్యపేట,విలేకరి:

మండలంలోని ప్రధాన రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు నిధులు మంజూరు.చేయడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం కోమాళ్ళపూడిలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అభినందించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్న రహదారులను దశలవారీగా అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే ప్రణాళిక రూపొందించారని వారు తెలిపారు.

మొదటి విడతగా 38.1 కి.మీ. మేర రహదారులను అభివృద్ధి చేసేందుకు రూ.11.61 కోట్లు మంజూరు చేయించారన్నారు.వీటికి టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు చేపడతారన్నారు.చోడవరం నుంచి తిమ్మనపాలెం మీదుగా బుచ్చెయ్యపేట మండలం కె.బి రోడ్డుకు రూ.2.35 కోట్లుతో 9.8 కి.మీ. మేర అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.తిమ్మనపాలెం నుంచి ఆర్ఈసీ రహదారి వయా పోలేపల్లి, మట్టవానిపాలెం వెళ్లే 9కి.మీ రహదారికి రూ.2.76 కోట్లు, కశింకోట-బంగారుమెట్ట రహదారి నుంచి ఆర్ఈసీ రహదారి వయా పెదమదీనా, గున్నెంపూడి వెళ్లే 9.2కి.మీ. రహదారిని 1.6 కోట్లతో అభివృద్ధి చేస్తారని ఆయన చెప్పారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజుకికృతజ్ఞతలు తెలిపారు.మండల టీడీపీ అధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, పిఏసీఎస్ అధ్యక్షుడు దొంకిన అప్పలనాయుడు, ఏపీ గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ సిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, మండల ఎంపీటీసీ లు ఫోరమ్ అధ్యక్షులు దేవర అప్పారావు, వడ్డాది టీడీపీ సీనియర్ నాయకులు దొండా గిరిబాబు, సయ్యపురెడ్డి శ్రీనివాస్,మండల తెలుగు యువత అధ్యక్షుడు సింగపల్లి రమేష్, తుమ్మపాల కన్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా ఆర్గనైజింగ్ టిడిపి కార్యదర్శిగా ఉండూరు




మాడుగుల విలేకరి

అనకాపల్లి జిల్లా పార్టీ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం అనకాపల్లి పెంటకోట కళ్యాణ మండపం వద్ద గౌరవ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు అధ్యక్షతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గానికి మాడుగుల మండలం పొంగలిపాక గ్రామం కింతల పిఎసిఎస్ చైర్ పర్సన్ ఉండూరు దేముడుకి జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ పటిష్టత కోసం కమిటీ సభ్యులు అందరూ బాధ్యత తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి దాడి వీరభద్ర రావు ఎమ్మెల్సీ చిరంజీవి మాస్టారు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిసి కుమార్ , గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి , మాజీ ఎంపీ పప్పల చలపతిరావు , ఎక్స్ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ , ఎక్స్ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ , డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, దాడి రత్నాకరు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల అప్పలరాజు , పెద్దిరు జలాశై చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు , మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు పుప్పాల రమేష్, క్లస్టర్ ఇన్చార్జిలు బీ సెట్ విజయలక్ష్మి, మజ్జి లక్ష్మీరావు, వడ్డీ రాజ్ కుమార్, పొంగలిపాక ఎంపీటీసీ మై చర్ల సన్యాసిరావు, సర్పంచు నాయన సత్యనారాయణ, మజ్జి బాబ్జి, సచ్చివరం సర్పంచ్ సూర్యనారాయణ, వమ్మలి సర్పంచ్ నాయుడు, ఎన్నంశెట్టి సత్తిబాబు సంతోష్, సాగరం ఎక్స్ సర్పంచ్ బుద్ధల రమణ, పొంగలిపాక గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కిసాన్ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా గొంతిన



బుచ్చయ్య పేట్, విలేకరి :

**భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా వడ్డాది గ్రామానికి చెందిన గొంతిన ఈశ్వరరావును నియమించారు.ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు నియామకపు పత్రాలు అందజేశారు.**

ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు.అదే విధంగా మండలంలోని విజయ రామరాజుపేటకు చెందిన శరగడం వెంకటరావును కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించారు. పార్టీ తనపై ఉన్న నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందున తన బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు. కాగా వెంకటరావుకు,ఈశ్వరరావుకి పలువులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# పిఏసిఎస్ పర్సన్ ఇన్ఛార్జుల పదవీకాలం 6 నెలలు పొడిగింపు

బుచ్చియ్యపేట,విలేకరి :

ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పర్సన్ ఇన్ఛార్జ్ ల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గత నెల 31తో వీరి పదవీకాలం ముగిసింది.మళ్లీ పాతవారినే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



వడ్డాదికి దొండా నరేశ్, విజయరామరాజుపేటకు దొడ్డి కిషోర్, బంగారుమెట్టకు దొండా శ్రీను,పొట్టి దొరపాలెంకి విరోధి సత్తిబాబు, బుచ్చయ్యపేటకు దొంకిన అప్పలనాయుడు, తురకలపూడికి కోట సత్యనారాయణలను కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జూలై నెలాఖరు వరకు వీరి పదవీకాలం కొనసాగనుంది. దీనికి సంబంధించిన జీఓ నం. 60 ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వడ్డాది చైర్ పర్సన్ నరేస్ మాట్లాడుతూ.. తమకు మరోసారి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,చోడవరం నియోజకవర్గ కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నర్సీపట్నం ( ప్రతినిధి):

**ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని అనకాపల్లి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.శివ కోరారు. నర్సీపట్నం లో పేయింటింగ్ కార్మికులకు గురువారం సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు.**

ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్స్ అమలు కావడం వల్ల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం రద్దు అయిందన్నారు. ఫలితంగా, దేశవ్యాప్తంగా లక్షలాది కార్మికులు పథకాలకు దూరమయ్యారన్నారు. సమస్యల సాధన కోసం 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



### బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డు సెల్ కన్వీనర్‌గా

# సత్యనారాయణ నియామకం

నర్సీపట్నం ( ప్రతినిధి):

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డు సెల్ కన్వీనర్‌గా గొంప సత్యనారాయణను నియమించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీలో తనకు అవకాశం కల్పించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సరిగడం శంకరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావుతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కుమారస్వామి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, బీజేపీ ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్‌లకు ప్రత్యేక కఅతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన అన్నారు. రైతుల సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు.



# మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా

**నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగు చూసింది. తను పేదలకు ఉచిత విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు.**

ఎడిటోరియల్

నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇపడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందల మంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెపకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి.

దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్శిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

## కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే
# ఆర్గానిక్ నెయ్యి పేరుతో బురిడీ కొట్టించారు

### తిరుమల కల్తీపై మరోమారు మంత్రి పయ్యావుల విమర్శలు

శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరారు దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్లు కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి



అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# బాల్యం నుండే అవగాహన.. హక్కుల దిశగా ప్రయాణం!

### బుతుక్రమ విద్యపై కొత్త ఆశలు - సుప్రీం కోర్టు చారిత్రాత్మక మలుపు

**భారత అత్యున్నత న్యాయస్థానం బుతుక్రమ ఆరోగ్యాన్ని ఒక ప్రాథమిక హక్కుగా ప్రకటించి, దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉచిత శానిటరీ సౌకర్యాలను కల్పించాలని ఆదేశించినప్పుడు, అది కేవలం ఒక సాధారణ తీర్పుగా మాత్రమే మిగిలిపోలేదు. దశాబ్దాలుగా సామాజిక వివక్షకు గురవుతున్న కోట్లాది మంది పౌరుల పట్ల జరుగుతున్న ఒక దీర్ఘకాలిక అన్యాయాన్ని సరిదిద్దే దిశగా ఇది ఒక నైతిక హెచ్చరికగా నిలిచింది. చాలా కాలంగా మన సమాజంలో బుతుక్రమం అనేది కేవలం ఒక వ్యక్తిగత ఇబ్బందిగా, రహస్యంగా ఉంచాల్సిన అపరాధంగా, లేదా పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశంగా మాత్రమే పరిగణించబడింది. కొన్ని సందర్భాల్లో ఇది కేవలం దాన ధర్మంగా లేదా సేవా కార్యక్రమంగా చూడబడింది. కానీ, ఈ చారిత్రాత్మక తీర్పు ద్వారా ఇది రాజ్యాంగంలోని 21వ అధికరణం కింద ప్రతి వ్యక్తికి లభించే గౌరవం, శారీరక స్వయంప్రతిపత్తి మరియు సమాన అవకాశాలకు సంబంధించిన ప్రాథమిక హక్కు అని స్పష్టమైంది. ఈ చట్టపరమైన గుర్తింపు ఎంత గొప్పదైనప్పటికీ, అసలైన పరీక్ష ఈ తీర్పును సామాన్య ప్రజల దైనందిన జీవితాల్లో వాస్తవిక మార్పుగా మార్చడంలోనే దాగి ఉంది.**




భారతదేశం వంటి విశాలమైన దేశంలో బుతుక్రమం అనేది వందల మిలియన్ల మంది జీవితాలను ప్రభావితం చేసే అంశం. గణాంకాలను పరిశీలిస్తే, మన దేశంలో సుమారు 39.3 కోట్ల మంది బుతుక్రమం పొందే వ్యక్తులు ఉన్నారు. ఇంత భారీ సంఖ్యలో ఉన్న పౌరుల అవసరాలను తీర్చాలంటే మన ప్రభుత్వ విధానాలు కేవలం తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చేవిగా ఉండకూడదు. అవి హక్కుల ఆధారితమైనవిగా, వ్యవస్థాగతమైనవిగా మరియు సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుపోయేలా ఉండాలి. ఆచరణలో ఈ తీర్పు విజయవంతం కావాలంటే మొదటగా మన సరఫరా వ్యవస్థలో సమూల మార్పులు రావాలి. ప్రస్తుతం పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్ల సరఫరా చాలా తక్కువగా ఉంది. కేవలం ప్యాడ్లు అందించడమే కాకుండా, పునర్వినియోగపరచదగిన మరియు పర్యావరణానికి తక్కువ హాని చేసే ఎంపికలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఇటువంటి ఉత్పత్తులను తయారు చేసే చిన్న చిన్న సంస్థలకు మరియు స్టార్టప్‌లకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందించాలి, తద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అందరికీ ఇవి సరసమైన ధరలకే లభిస్తాయి.

బుతుక్రమ ఆరోగ్యాన్ని కేవలం పారిశుద్ధ్యం అనే ఒక చిన్న పరిధిలో బంధించకూడదు. ఇది ఆరోగ్య వ్యవస్థలు, విద్యా విధానం, కార్మిక చట్టాలు మరియు విపత్తు నిర్వహణ ప్రణాళికల్లో అంతర్భాగం కావాలి. కేవలం ఒకే మంత్రిత్వ శాఖపై భారం వేయకుండా కార్మిక, ఆరోగ్య మరియు విద్యా శాఖల మధ్య పటిష్టమైన సమన్వయం ఏర్పడాలి. తద్వారా క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించవచ్చు. దీనికి తోడు, బుతుక్రమ సంబంధిత రుగ్మతలను గుర్తించడం మరియు వాటికి చికిత్స అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా మారాలి. ముఖ్యంగా పిసిఓఎస్ (PCOS), ఎండోమెట్రియోసిస్ వంటి తీవ్రమైన సమస్యల గురించి అవగాహన కల్పించి, ఆరోగ్య కేంద్రాల ద్వారా తగిన సేవలు అందించాలి. విద్య పరంగా చూస్తే, ఈ అవగాహన అనేది చిన్న వయస్సు నుంచే ప్రారంభం కావాలి. కనీసం ఏడు నుండి ఎనిమిది ఏళ్ల వయస్సు నుంచే బాలబాలికలకు పాఠశాలల్లో బుతుక్రమ విద్యను బోధించాలి. దీనివల్ల బాలికలు తమ మొదటి బుతుక్రమం సమయంలో భయాందోళనలకు గురికాకుండా ఉంటారు. బాలురను కూడా ఈ అవగాహనలో భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో నెలకొన్న సిగ్గు మరియు సామాజిక వివక్షను సమూలంగా తొలగించవచ్చు. కేవలం ఉత్పత్తులను అమ్ముకోవడం కోసం చేసే ప్రకటనల కంటే, ప్రవర్తనా మార్పు తీసుకువచ్చే వ్యూహాలను రూపొందించడం అత్యవసరం.

మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే సమ్మిళితత్వం. బుతుక్రమం పొందే వారందరినీ ఒకే కోణంలో చూడటం సరికాదు. పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, నాన్-బైనరీ వ్యక్తులు మరియు మెనోపాజ్ దశకు చేరుకున్న కార్మికులు—వీరందరికీ భిన్నమైన అవసరాలు ఉంటాయి. ప్రభుత్వం సేకరించే ఏ డేటా అయినా వైకల్యం, కులం మరియు లింగ గుర్తింపు ఆధారంగా విభజించబడి ఉండాలి. అప్పుడే ప్రతి వర్గానికి సరైన న్యాయం జరుగుతుంది. విపత్తుల సమయంలో, అంటే వరదలు వచ్చినప్పుడు లేదా తీవ్రమైన నీటి కొరత ఉన్నప్పుడు, బుతుక్రమ అవసరాలు అస్సలు పట్టించుకోబడవు. ఇటువంటి అత్యవసర సమయాల్లో కూడా బుతుక్రమ ఆరోగ్య అవసరాలను విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఒక ప్రాధాన్యత అంశంగా గుర్తించాలి. ఈ మార్పులన్నీ జరగాలంటే పీరియడ్స్ సమస్యను కేవలం 'దానధర్మం' తో పరిష్కరించలేము. దీనికి పటిష్టమైన ప్రజా ఆరోగ్య వ్యవస్థలు, శిక్షణ పొందిన నిపుణులు మరియు చట్టబద్ధమైన హక్కులు అవసరం.

కోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు కేవలం ఒక ఆశగా మిగిలిపోకూడదు. పార్లమెంటు దీనిని అమలు చేయదగిన చట్టంగా మార్చాలి. శానిటరీ మౌలిక సదుపాయాలు, నిధుల కేటాయింపు మరియు వివిధ శాఖల జవాబుదారీతనం ఉండేలా చూడాలి. బుతుక్రమ ఆరోగ్యం అనేది పౌరులు అడుక్కోవాల్సిన దానధర్మం కాదు, అది వారు గర్వంగా క్లెయిమ్ చేయగల హక్కుగా మారాలి. బుతుక్రమాన్ని గౌరవంగా చూసే, నొప్పికి సరైన చికిత్స లభించే, మరియు ప్రతి పౌరుడి శారీరక స్వయంప్రతిపత్తిని ప్రభుత్వం కాపాడే కొత్త అధ్యాయాన్ని మనం మొదలుపెట్టాలి. అది మనం పౌర సమాజానికి నిలబెట్టుకోవాల్సిన వాగ్దానం. గౌరవప్రదమైన బుతుక్రమ ఆరోగ్యం అనేది కేవలం ఒక వ్యక్తిగత విషయం కాదు, అది ఒక దేశ గౌరవానికి చిహ్నం. అందుకే ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. న్యాయస్థానం చూపిన మార్గంలో పయనిస్తూ, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే మన ముందున్న అసలైన లక్ష్యం.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్**
**విశ్లేషణ**
**9848559863**



# గజ్వేల్ ఘనత చాటుదాం.. మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపిద్దాం

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీష్ రావు పిలుపు


**సిద్దిపేట, ఫిబ్రవరి 5 (నినాదం)**

కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని ఆ పార్టీ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే.. ఇప□డు ఎట్లుందన్నది ఆలోచించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో హరీష్‌రావు పర్యటించారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే.. ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ



ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు. 'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకపడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు. బిందెలు పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇపడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు. 'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చానని చెపకునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ. 400 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు. ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు.

### పొలిటికల్ గేమ్ చేంజర్‌గా...




# పిడిఎస్ స్మగ్లర్!

## కోట్లు కొల్లగొట్టి గంజాయి పంచిపెట్టి

**వంద మంది ప్రైవేట్ సైన్యం ఏర్పాటు.. ఛైర్మన్ కుర్చీపై కన్ను.. విపక్షపార్టీలో చేరిక**

**లోపాలే ఆయుధంగా సివిల్ సప్లై శాఖ లూటీ**

**అన్నీ తెలిసినా మౌనంగా అధికారులు..? .. సర్కారు దృష్టిపెడితే విధ్వంసానికి చెక్**

**హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 05 (నినాదం):**

జగిత్యాల జిల్లాలో పిడిఎస్ రైస్ స్మగ్లింగ్‌ను ఆధారంగా చేసుకుని ఓ వ్యక్తి భారీగా అక్రమ సంపద కూడబెట్టినట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. సివిల్ సప్లై శాఖలోని లొసుగులను ఆసరాగా చేసుకుని కోట్లు సంపాదించిన అతడు, భారీ పార్టీ ఫండ్ అందించి ఓ జాతీయ పార్టీలో చేరినట్లు సమాచారం. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో గంజాయికి అలవాటు చేసిన వంద మందిని ప్రైవేట్ సైన్యంగా మలచుకున్నాడన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో విపక్ష పార్టీ తరఫున ఛైర్మన్ కుర్చీని కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాడని చర్చ జరుగుతోంది. ఇదేజరిగితే జగిత్యాల కేంద్రంలో అధికారపార్టీ పరువు గోదావరి పాలయ్యే పరిస్థితి నెలకొంది. ఈ వ్యవహారం అంతా తెలిసినా,గతంలో వందలాది క్వింటాళ్ల బియ్యంతో పలుమార్లు పట్టుబడ్డా పోలీసులు గానీ, సంబంధిత అధికారులు గానీ ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఉక్కుపాదం మోపి దాడులు చేపడితే భారీగా అక్రమ నగదు వెలుగులోకి రావడంతో పాటు, అధికారపార్టీ మున్సిపల్ ఛైర్మన్ పదవిని కాపాడుకునే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# నిస్వార్థ సేవకుడు.. జల్లి సతీష్

## 4వ డివిజన్ సింహం గుర్తుతో కార్పొరేటర్‌గా బరిలో



అడుగడుగున ప్రజలు నీరాజనం

ఇళ్లు కోల్పోతే న్యాయం చేస్తాం

ఆడపిల్ల పెళ్లి ఖర్చుకు రూ.5 వేలు అందిస్తాం

ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘంతో ప్రస్థానం..



ప్రతి ఒక్కరిలో స్పందించే హృదయం ఉంటుంది. ఉన్నంతలో అత్యవసరాలున్న వారిని అదుకోవడం, సాటి మనిషిగా సహకరించడం మానవత లక్షణం. అలాంటి లక్షణాలు ఉన్న వారు అరుదుగా ఉంటారు. మంచిర్యాల కార్పొరేషన్ శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన జల్లి సతీష్‌పై ప్రత్యేక స్థానం ఉంది. ఆపదలో ఉన్నవారికి నిస్వార్థంగా అన్ని రకాల సేవలు అందిస్తున్నారు కానీ ఆయన చేసిన సేవలు ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టాడు. మంచిర్యాల కార్పొరేషన్ శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆయన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తుతో 4వ డివిజన్ కార్పొరేటర్ ప్రజల ముందుకు వస్తున్నాడు. ప్రచారంలో ఆయనకు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. జల్లి సతీష్ పై ప్రత్యేక కథనం..

– మంచిర్యాల, ఫిబ్రవరి 5(నినాదం)

శ్రీరాంపూర్ కు చెందిన యువ నాయకుడు జల్లి సతీష్ సామాన్య వ్యక్తి ఆయన్ని స్థానికులు ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నాడు. అప్పటి నుంచి ఆయన ప్రజల్లో నిత్యం ఉంటూ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. యువత తప్పుదోవ పట్టకుండా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందజేశారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బహుమతులు అందజేశారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మరణించిన కుటుంబాలకు సంఘం తరుపున నిత్యావసర సరుకులు, నగదు, ఆపదలో ఉన్నవారికి సైతం నగదు అందజేశారు.



### ఇళ్లు కోల్పోతే న్యాయం చేస్తాం.. జల్లి సతీష్, 4వ డివిజన్ అభ్యర్థి

4వ డివిజన్ లో రానున్న రోజుల్లో సింగరేణి యాజమాన్యం ఉపరితల గని ఏర్పాటు చేస్తే ఇళ్లు తొలిగించడం జరుగుతుంది. ఇళ్ళు కోల్పోతే బాధితులకు సరైన నష్ట పరిహారం అందజేసి న్యాయం జరిగేలా చూస్తామని జల్లి సతీష్ పేర్కొన్నారు. ఆడపిల్ల పెళ్లికి తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఉద్దేశ్యంతో కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్ లో సొంతంగా రూ.5వేలు, ప్రసవ ఖర్చులకు రూ.5 వేలు, మృతి చెందిన కుటుంబాలకు రూ.5వేలు ఆర్థిక భరోసా కలిపిస్తానని పేర్కొన్నారు. గెలిచిన వెంటనే డివిజన్ లో కోతుల, కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటా. డివిజన్ లో ఓపెన్ జిమ్, 6 నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు, పించను రాని వారికి ఇప్పించడం, వ్యాపారాలు ఏర్పాటు కోసం బ్యాంకుల చుట్టూ తిరుగకుండా లోన్లు ఇచ్చించడం చేస్తామని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

# వేరుశనగల్లో ఇన్ని పోషకాలా? సూపర్ హెల్తీ స్నాక్!

వేరుశనగ లడ్డూ కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఇది శరీర జీవక్రియను పెంచి, కండరాలను దృఢంగా మార్చుతుంది. ఇందులోని విటమిన్ బి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే, ఈ లడ్డూ చేసేటప్పుడు చాలా మందికి వేరుశనగలు మిక్సీలో వేయగానే ముద్దగా మారి నూనె బయటకు వస్తుంది. అలా కాకుండా పొడిపొడిగా, పర్ఫెక్ట్ లడ్డూలు రావాలంటే కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ సమయంలో, కేవలం మూడు వస్తువులతో ఈ పోషకమైన లడ్డూను ఎలా తయారు చేయాలో ఇప్పుడు చూద్దాం.



**కావలసిన పదార్థాలు :**

వేరుశనగలు : 1 కప్పు
బెల్లం లేదా బ్రౌన్ షుగర్: 3/4 కప్పు
ఏలకుల పొడి: 1 టేబుల్ స్పూన్

**తయారీ విధానం :**

వేయించడం కోసం ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి, అందులో వేరుశనగ పప్పు వేసి దోరగా, సువాసన వచ్చే వరకు వేయించాలి.

వేయించిన వేరుశనగలు చల్లబడిన తర్వాత, వాటి పైన ఉన్న పొట్టును తీసివేసి శుభ్రం చేసుకోవాలి. గ్రైండింగ్ కి వేరుశనగలను మిక్సీ జార్‌లో వేసి 'పల్స్' మోడ్‌లో (ఆపి ఆపి) పొడిగా రుబ్బుకోవాలి. ఎక్కువసేపు రుబ్బితే నూనె బయటకు వచ్చి ముద్దగా మారుతుంది, కాబట్టి జాగ్రత్త.

మిక్సింగ్ కోసం ఇప్పుడు అదే జార్‌లో తురిమిన బెల్లం లేదా బ్రౌన్ షుగర్ వేసి ఒకసారి తిప్పండి. తద్వారా వేరుశనగ పొడి, బెల్లం బాగా కలుస్తాయి.

ఫ్లేవరింగ్ కి ఈ మిశ్రమాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకుని, అందులో ఏలకుల పొడి వేసి బాగా కలపాలి. లడ్డూలు చుట్టడం కోసం ఇప్పుడు మీకు కావలసిన సైజులో చిన్న చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. అంతే, ఎంతో రుచికరమైన, ప్రోటీన్ అధికంగా ఉండే వేరుశనగ లడ్డూ సిద్ధం.

# ఉద్యోగులకు కాగ్నిజెంట్ గుడ్‌న్యూస్.. 100శాతం బోనస్

ప్రముఖ ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2025 సంవత్సరానికి గానూ 100శాతం బోనస్ ప్రకటించింది. రెండేళ్లకు ముందే కంపెనీ తన లక్ష్యాలను చేరినందుకు గానూ ఈ బోనస్ చెల్లింపులు చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు కాగ్నిజెంట్ (జశీస్త్రఅఱఓఓత్) సీఈఓ ఎస్.రవికుమార్ ఉద్యోగులకు పంపిన ఈ-మెయిల్ సందేశంలో పేర్కొన్నారు.

"ఉద్యోగుల క్రమశిక్షణ, పనితీరు, కాగ్నిజెంట్‌పై మన క్లయింట్ల నిబద్ధతకు 2025లో కంపెనీ సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యోగుల కృషికి గుర్తింపుగా.. 100శాతం బోనస్ ప్రోగ్రామ్‌ను అమలుచేస్తాం" అని రవికుమార్ తన సందేశంలో తెలిపారు. ఆదాయ వృద్ధి, లాభాలు వంటి అంశాల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన అగ్ర శ్రేణి సంస్థల జాబితాలో కాగ్నిజెంట్ చేరింది. 'విన్నర్స్ సర్కిల్'గా అభివర్ణించే ఈ జాబితాలో 2027 నాటికి చేరాలని కాగ్నిజెంట్ లక్ష్యంగా పెట్టుకోగా.. 2025లోనే కంపెనీ దాన్ని సాధించగలిగింది.




ఈ ఏడాది రూ.2 లక్షల కోట్ల ఆదాయం: కాగ్నిజెంట్ అంచనా

2025 మొత్తానికి కాగ్నిజెంట్ ఆదాయం 7% పెరిగి 21.10 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.90 లక్షల కోట్ల)కు చేరింది. జనవరి-డిసెంబరును ఆర్థిక సంవత్సరంగా ఈ కంపెనీ పరిగణిస్తుంటుంది. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 3.50 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మెజార్టీ ఉద్యోగులు భారత్‌లోనే పని చేస్తున్నారు.




# కాంగ్రెస్ రెండేళ్లలో మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే



బీజేపీని గెలిపించిన వెంటనే రూ.500 కోట్లు తెస్తా

హుజురాబాద్ జమ్మికుంట రూపు రేఖలు మారుస్తా

బిజెపి అభ్యర్థులచే ప్రతిజ్ఞ చేయించిన కేంద్ర మంత్రి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**జమ్మికుంట, ఫిబ్రవరి5 (నినాదం):** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గాడిద గుడ్డేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవాచేశారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణా లలో ఏర్పాటుచేసిన సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లా డుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే రాష్ట్రానికి రూ. 500 కోట్ల నిధులు తీసుకొని వస్తానని, ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు అయినందున కేంద్రము తాజాగా 259 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నాహయాం లో బీఆం ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షల కోట్ల రూపా యలు దోచుకున్నారని ప్రస్తుతం అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వం దోచుకునేందుకు సిద్ధం గా ఉందని ఆ పార్టీల మాదిరిగా దొంగ హామీలు ఇవ్వమన్నారు. హుజురాబాద్ జమ్మి కుంట మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బిజెపికి అప్పగిస్తే ఢిల్లీకి పోయి పెద్ద ఎత్తున నిధులు తీసుకుని వచ్చి రెండు పట్టణాల రూపురేఖలను మారుస్తామన్నారు. హుజరాబాద్‌లో మినీ స్టేడియం నిర్మాణం, జమ్మి కుంట పట్టణంలో నాయిని చెరువులో మినీ ట్యాం కుగా సుందరీకరణ, జమ్మి కుంటను కూరగా యల హబ్‌గా మార్చడంతోపాటు గెలిచిన వెంటనే బొంద్రాయిని ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. కరీంనగర్ తరహాలో జమ్మి కుంటలో రైల్వేస్టేషన్‌ను ఆధునికరించి ఫుట్ ఓవర్ బ్రిడ్జితో సహా ఎస్కులేటర్ల సదుపాయాన్ని కల్పిం చేలా తీర్చిదిద్దానన్నారు. లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డ్ అంబేద్కర్ కాలనీ కృష్ణ కాలనీ ఏరియాలలో మురికినీరు కాలువ సమస్య లేకుం డా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని, కేంద్ర నిధులు తీసుకొని వచ్చి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడంతోపాటు పీఎం ఆవాస్ యోజన నిధులను తీసుకొని వచ్చి పేదలందరికీ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తామ న్నారు. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా హుజు రాబాద్‌కు 19 కోట్ల 57 లక్షలు, జమ్మికుంటకు 8 కోట్ల 23 లక్షలు, హుజురాబాద్ జమ్మికుంటకు అమృత్ పథకం కింద 49 కోట్ల 25 లక్షలతో పాటు సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం 6కోట్ల50లక్షలు మంజూరు చేయించినట్లు పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 20వేలకు పైగా ఉచితంగా సైకిల్ అందజేయడంతో పాటు వారి యొక్క వార్షిక పరీక్ష ఫీజులను సైతం తానే ఎంపీని జీతం నుండి చెల్లించినట్లు పేర్కొన్నారు. హుజురాబాద్ జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే వర దలా నిధులను తీసుకొని వచ్చి మరింత అభివృద్ధి చేస్తానని కబ్జాలు చేసే వాళ్లకు కాకుండా నిజా యితీపరులకు గుణవంతులకు ఓటు వేసి గెలిపిం చాలని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బిజెపి అభ్యర్థులతో గెలిచిన తర్వాత ఏ పార్టీలకు వెళ్ళమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఎన్నికల ఇన్చార్జి ఎర్ర మహేష్, మధుసూదన్ రెడ్డి తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# టమాటాలు ఈ కూరల్లో వేయకపోవడమే మంచిది..

## పొరబాటున వేశారో చిక్కులు తప్పవ్!

మెంతి వంటి ఇతర ఆకు కూరల్లో టమోటాలు వాడటం మానుకోవాలి. టమోటాలలో ఉండే ఆమ్లత్వం ఆకు కూరల సహజ రుచి, విలక్షణమైన వాసనను తగ్గిస్తుంది.



పాల గుమ్మడికాయ తేలికపాటి తీపి రుచి కలిగి ఉంటుంది. దీనికి టమోటాలు చేర్చితే దాని రుచి పుల్లగా మారుతుంది. అలాగే కాకరకాయకు కూడా టమోటాలు జోడించడం వల్ల కాకరకాయ సహజ చేదును టమోటా పుల్లనితో కలిసి పోతుంది. దీంతో దీని రుచి మారుతుంది.

బెండకాయకు టమోటాలు జోడించడం వల్ల అది మరింత జిగటగా ఉంటుంది. మీరు క్రిస్పీగా ఉండాలనుకుంటే టమోటాలకు బదులుగా మామిడి లేదా నిమ్మకాయను ఉపయోగించడం మంచిది.



పెరుగును ప్రధాన పదార్థంగా (కూర లేదా కొన్ని ప్రత్యేక గ్రేవీలు) ఉపయోగించే వంటలలో టమోటాలను నివారించాలి. పెరుగు, టమోటాలు రెండూ పుల్లగా ఉంటాయి కాబట్టి కూరల రుచి అధికంగా పుల్లగా మార్చే అవకాశం ఉంది.

కొన్ని పప్పుల (ఉదాహరణకు తెల్ల బఠానీలు లేదా శనగలు)తో చేసిన వంటకాలకు కూడా టమాట వాడకూడదు. ఇది అసలు రుచిని నిలుపుకోవాలనుకుంటే సుగంధ ద్రవ్యాల రుచి మారకుండా టమోటా పరిమితంగా మాత్రమే వాడాలి.



# సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం)** : జిల్లా కలెక్టరేట్ లోని టీఎన్జీవో కార్యాలయం లో ఎన్నికల అధికారి వనమాల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి సుధాకర్ టీఎన్జీవో నియమావళికి అనుగుణంగా, నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సుమన్ కుమార్ మాట్లాడుతూ సర్వే శాఖ ఉద్యోగులందరూ సంఘటితంగా నిలిచి సర్వే శాఖ స్పెషల్ యూనిట్ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం అవుటకు కృషి చేసిన ప్రతి ప్రాథమిక సభ్యుడిని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేస్తూ, సర్వే శాఖకు టీఎన్జీవో సంఘం నందు ప్రత్యేక ప్రాతినిధ్యం ఇవ్వడానికి గల కారణాలను, సంఘం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్)ల సారథ్యంలో త్వరలో నిర్వహించే ఉద్యోగుల శంఖారావం కార్యక్రమానికి ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి, ఉద్యోగుల హక్కుల సాధన కొరకై నిర్వహించే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం సర్వే శాఖ స్పెషల్ యూనిట్ నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను పూలమాలతో సత్కరించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను నూతన కార్యవర్గం బృందం పక్షాన ఘనంగా సన్మానించి, ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### ఆయుర్వేద వైద్యానికి పునర్జీవం

# ప్రసాదించిన దీవి రంగాచార్యులు

## దీవి రంగాచార్యులు వర్ధంతి

**దీవి రంగాచార్యులు భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యుల్లో ఒకరు. ఆయన ప్రాచీన వైద్యశాస్త్రంలో తన విశేష కృషి, ప్రతిభతో భారతీయ వైద్య చరిత్రలో చిరస్మర ణీయ స్థానాన్ని సంపాదించారు. ఆయుర్వేద వైద్యానికి పునర్జీవం ప్రసాదించిన మహోన్నత వ్యక్తిగా ఆయన పేరు నిలిచిపోయింది.**

దీవి రంగాచార్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్లలో 1898 జూలై 3న జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయుర్వేదం పట్ల ఆసక్తిని పెంచుకున్న ఆయన, ఈ ప్రాచీన వైద్యశాస్త్రం పై లోతైన అధ్యయనానికి, ప్రజల సేవకు తన జీవితాన్ని అంకితం చేశారు.

దీవి రంగాచార్యులు ప్రాచీన భారతీయ వైద్యశాస్త్ర గ్రంథాలు చరక సంహిత, సుశ్రుత సంహిత, ఇతర సంప్రదాయ గ్రంథాలను లోతుగా అధ్యయనం చేశారు. ఆయుర్వేదం మాత్రమే కాకుండా, అల్లోపతి, నేచురోపతి, హోమియోపతి, క్రోమోథెరపీ, హైడ్రోథెరపీ, యోగా వంటి వివిధ వైద్య విధానాల్లో శిక్షణ పొందారు. వీటిని కలిపి సమగ్ర వైద్య. శాస్త్రానికి ఆయన ఆధునిక రూపురేఖలు ఇచ్చారు.

తన జీవితమంతా కర్మయోగిగా జీవించిన దీవి రంగాచార్యులు, ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించడమే తన ధ్యేయంగా పెట్టుకున్నారు. గుంటూరులో విద్యుత్ చికిత్సలను ప్రవేశపెట్టి, ఆయుర్వేద వైద్యానికి ఆధునిక సాంకేతికతను జోడించారు. ఆయన కేరళ పంచకర్మ చికిత్స విధానాలను అధ్యయనం చేసి, వాటిని మరింత సమర్థవంతంగా మార్చి ప్రజలకు అందించారు.

వ్యాధి నిర్ధారణ, చికిత్సా విధానాలు:దీవి రంగాచార్యులు రోగుల పట్ల గాఢ శ్రద్ధ చూపేవారు. వ్యాధి మూలాలను గుర్తించి, చికిత్సలను రోగి శరీర స్థితికి అనుగుణంగా నిర్దేశించేవారు. ఆయుర్వేద వైద్యాన్ని ఒక ఉద్యమంగా మార్చి రాష్ట్రమంతటా ప్రచారం చేశారు.

దీవి రంగాచార్యులు శాస్త్ర పరిశోధనలకు పెద్దపీట వేస్తూ, ఆయుర్వేదంలో అనేక నూతన ఆవిష్కరణలను చేశారు. 1936లో గుంటూరులో ఒక ప్రఖ్యాత ఆయుర్వేద కళాశాలను స్థాపించి, అనేక మంది వైద్య విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆయన ప్రచురించిన "వైద్య ప్రదీపిక" మాస పత్రిక వైద్యశాస్త్ర సంబంధిత పరిశోధనలకు ఎంతో దోహదపడింది.

1926లో బాపట్లలో ప్రకృతి వైద్య మహాసభ నిర్వహించారు. 1927లో మచిలీపట్నంలో ఆయుర్వేద మహా మండలిని నిర్వహించి,



ఆయుర్వేద వైద్య విస్తరణకు కృషి చేశారు. అనువంశిక ఆయుర్వేద, యునాని వైద్య సంఘమును స్థాపించి, 1933లో బ్రిటిష్ ప్రభుత్వం జారీ చేసిన ఇండియన్ మెడికల్ యాక్టు అనుగుణంగా మార్చి, వైద్య రంగానికి సాంకేతిక ప్రామాణికత కల్పించారు.

దీవి రంగాచార్యుల విశేష కృషిని గుర్తించి, అమెరికా ప్రకృతి వైద్య పరిషత్ వారు ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఆయుర్వేద వైద్య రంగంలో చేసిన మార్గదర్శక కృషికి రాష్ట్ర ప్రభుత్వం ఆయనను "కవి వాచస్పతి" బిరుదుతో సత్కరించింది.

దీవి రంగాచార్యులు నిత్య విద్యార్థిగా జీవిస్తూ వైద్య రంగంలో కొత్త మార్గాలను ఎప్పటికప్పుడు అన్వేషించేవారు. విద్యార్థులకు స్ఫూర్తి ఇచ్చే విధంగా తన విద్యా పద్ధతులు, సిద్ధాంతాలను రూపొందించారు. ఆయన 1976 ఫిబ్రవరి 6న గుంటూరులో మరణించారు.

..

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,కాలమిస్ట్...**
**9440595494**

# ఏళ్ళ తరబడి దుమ్మెత్తి పోస్తున్న రోడ్డు



**వికారాబాద్, ఫిబ్రవరి 4(నినాదం):** జిల్లా లో రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉన్న విషయం అధికారులకు, పాలకులకు ప్రజలకు తెలిసిన నగ్నసత్యం. అయితే జిల్లా పరిధిలోని మోమిన్ పేట నుండి శంకర్ పల్లి రోడ్డుకు మూడు స్థలాల్లో మోమిన్ పేటకు సమీపంలో, దేవరంపల్లి సమీపంలో, చీమలదారి సమీపంలో వాగులపై కల్వర్టులు నిర్మాణం చేసి ఏళ్ళు గడుతుస్తున్నాయి. ఈ కల్వర్టుల వద్ద రోడ్డు ఎత్తు పెంచడానికి ఎర్రమట్టిని పోయించారు. వదిలేశారు. దీంతో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పుడు పెద్ద ఎత్తున దుమ్ములేవడం తో ప్రయాణికులతో పాటు పరిసరాల సాగు భూమి రైతులు సంవత్సరాలనుండి దుమ్ముతో ఇబ్బంది పడుతున్నారు. పంటలపై దుమ్ము చేరి ఇబ్బందిగా మారడంతో పాటుగా పొలాల్లో పనిచేసుకోలేని విధంగా మారిందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను అధికారులు పట్టించుకోకపోవడం తో ఈ దుస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. వాహనాలపై దుమ్ము చేరడం,రోడ్డు గుంతల మయంగా మారాడంతో వాహన చోధకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న తీరు ఏళ్ళ తరబడి కొనసాగుతున్న పట్టించుకునే నాథుడు లేకపోవడం శోచనీయమని పలువురు వాపోతున్నారు. అధికారులు స్పంధించి ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# మచ్చ బొల్లారం వాటర్ పైప్ లైన్ లీకేజ్ అవుతున్న మంచినీరు

### పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసుల ఆవేదన



**అల్వాల్, ఫిబ్రవరి 5 (నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి లోని 191 మచ్చ బొల్లారం డివిజన్లో వాటర్ పైప్ లైన్ పగిలిపోవడంతో తాగునీరు భారీగా వృథాగా పోతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలలుగా నీరు వృథా అవుతున్న పట్టించుకునేవారు లేరని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ లీకేజ్ కారణంగా రోజూ వేల లీటర్ల నీరు రోడ్లపైకి వచ్చి వృథాగా పోతుండటంతో పాటు, పరిసర ప్రాంతాల్లో మురికి, దోమల సమస్యలు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మరోవైపు, కొంతమంది నివాసితులకు సరైన నీటి సరఫరా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# బీసీల ఆరాధ్య దైవం.. మహాత్మ జ్యోతిరావు పూలే

### విగ్రహ దాత శైలేష్ యాదవ్.. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు: సోమాచారి



**జవహర్‌నగర్, ఫిబ్రవరి5 (నినాదం):** బీసీల ఆరాధ్య దైవం సమ సమాజ స్థాపకుడు, భారతదేశం గర్వించదగ్గ మహాపురుషుడు, జ్యోతిరావు పూలేనని జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి తెలిపారు. బృహత్ మహానగర జవహర్ నగర్ లో బీసీ సంఘాలు, కార్మికులు ,కర్షకులు, శ్రామికులు, సబ్బండ వర్గాల విజ్ఞప్తి మేరకు జవహర్ నగర్ బిసి ఐక్య వేదిక విజ్ఞప్తి మేరకు గురువారం రోజున సామాజిక సేవకులు కలిసి పూలే విగ్రహానికి సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయగా స్పందించిన సామాజిక సేవకుడు బూరి విరాళం అందజేశారు. ఈ మేరకు జవహర్ నగర్ లో జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు భారీ ఎత్తున బూరి విరాళం ఇచ్చిన శైలేష్ యాదవ్ కు జవహర్ నగర్ ప్రజలందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమాచారి మీడియాతో మాట్లాడుతూ, ఆపన్నులను ఆదుకునే మంచి మనిషి మన శైలేష్ యాదవ్ అని తెలిపారు. జవహర్ నగర్ లో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు జవహర్ నగర్ లోని దాతలు సహకరించాలని తద్వారా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసి మహనీయుల ఆశయాలతో కలిసి ముందుకు వెళ్దామని తెలిపారు. బీసీల ఐక్య వేదిక గౌరవ సలహాదారులు శంకర్ గౌడ్, గొడుగు వేణు శనివారం నరసింహ రేగోటి సురేష్ పాక దేవేందర్ వల్లపు మల్లేష్ రమేష్ చారి రామ్ బ్రహ్మాచారి గాలయ్య రమేష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వికారాబాద్, ఫిబ్రవరి 4(నినాదం):** ఈ నెల 7 న పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామం లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ గురువారం సభా ప్రాంగణాన్ని పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సభ నిర్వహించనున్న స్థలం, ప్రముఖులు కూర్చునే డి రింగ్ భద్రతా ప్రాంతం, ప్రజలు కూర్చునే విభాగాలు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకల మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి రాక కోసం సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సభకు హాజరయ్యే అశేష జనవాహినిని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, పాదచారుల సౌకర్యాలు, బారికేడింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్, అంబులెన్సులు, ఫైర్ సర్వీస్ సిబ్బంది అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బందోబస్తు స్కీమ్‌పై స్థానిక పోలీస్ అధికారులు ఇతర విభాగాలతో సమీక్ష నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణ, గుంపు నియంత్రణ వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ప్రజలకు ఏ లాంటి అసౌ కర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో కలిసి పని చేయాలని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా ముగిసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, డీసీఆర్బి డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానసిక క్రీడలు విద్యార్థుల మనోవికాసానికి హేతువులు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అజముద్దీన్.



**జవహర్ నగర్, ఫిబ్రవరి 5 (నినాదం):** మానసిక క్రీడలు విద్యార్థుల మనోవికాసానికి హేతువులని మనోవిజ్ఞానమే విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని జవహర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజముద్దీన్ తెలిపారు. స్పెల్‌బి బి జిల్లా స్థాయి పోటీలను మల్కాజ్గిరి లోని రిసోర్స్ సెంటర్లో గురువారం మండల విద్యాధికారి మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించగా జవహర్ నగర్ విద్యార్థి త్రిశాంక్ స్పెల్ బిబి డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్లో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల శారీరక శక్తియే కాకుండా మనోవికాసం పెంపొందించబడుతుందని, తద్వారా విద్యార్థుల్లో పఠనాశక్తి మెరుగుపడుతుందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి విద్యార్థి ఉన్నతంగా రాణించాలంటే క్రీడలతో పాటు, మానసిక క్రీడలైన స్పెల్ బి, క్విజ్, పజిల్ గేమ్, తదితర మానసిక వికాసానికి తోడ్పడే క్రీడల పట్ల అభిరుచి పెంచుకోవాలని సూచించారు. అనంతరము స్పెల్‌బి బి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి త్రిశాంకుకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎంఈఓ మురళీకృష్ణ, మల్కాజ్గిరి ఎంఈఓ మనోహర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధార్మిక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యతను పెంపొందిస్తాయి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని వైష్ణవి నగర్ లో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద కు ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించారు. స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమృద్ధి కోసం స్వామివారి కృప ఉండాలని ప్రార్థించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ



అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాది రెడ్డి, వేమన రెడ్డి, మోహన్ శర్మ, వెంకట నరసయ్య, అప్పు రావు, నరేందర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాస్, రథం కుమార్, మాధవ రెడ్డి, డివిజన్



పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, కోలా శ్రీకాంత్, ఫిరోజ్, బషీర్, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఐఎఫ్టియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ బాబు



**జవహర్ నగర్, ఫిబ్రవరి5 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను నిరసిస్తూ చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని ఐఎఫ్టియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ కార్యాలయంలో శివ బాబు ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ ను మున్సిపల్ కార్మికులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ బాబు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ. 26000 అందజేయాలని జీవో నెంబర్ 60 యధావిధిగా అమలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ, జయసుధ, రాములు, వెంకటమ్మ, రేణుక, ఎల్లేష్, ప్రకాష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేత



**అల్వాల్, ఫిబ్రవరి 5 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం కొత్త బస్తీ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఆసుపత్రిని ని ఏర్పాటు కు విరుద్ధంగాఅంబేద్కర్ అసోసియేషన్ సభ్యులుమల్కాజ్గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనల్ కమిషనర్, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే గవర్నమెంట్ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలని అంబేద్కర్ కమ్యూనిటీ సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అరవింద్ కుమార్ ప్రేమ్ కుమార్ రాజు, రమేష్,శరణ్ గిరి,అరుణ్ కుమార్, రామానుజన్ మరియు అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ ఈటలకు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి వినతి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** వినాయక నగర్ డివిజన్ పరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొరకు భూమిని కేటాయింపు కు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేంద్ర ని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం కేటాయించిన భూమిలో 30 అడుగుల లోతు వరకు గట్టి మట్టి లేకపోవడంతో నిర్మాణం చేపట్టడానికి వీలు కావడం లేదన్నారు. మల్కాజిగిరిలోని పాత కోర్టు ప్రాంగణాన్ని పిల్లల ఆటస్థలంగా అభివృద్ధి చేయడానికి, జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు.

# సుభాష్ చంద్రబోస్ నగర్ నూతన సంక్షేమ సంఘం కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం) :** రోడామేస్త్రీ నగర్, వార్డు నెం. 279లోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ను వారి నివాస కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలిశారు, వారిని ఎమ్మెల్యే అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇటువంటి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజల ఐక్యత, సహకారంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సుభాష్ చంద్రబోస్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలారం రాజశేఖర్(శేఖర్), అంజయ, ఇస్మాయిల్, సంజీవ్, సత్నారాయణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, వెంకటేష్, రాజు, వినయ్, నవీన్ సాగర్, క్రాంతి, నరేష్ చారి, నరేష్, ఫీరోజ్, మహబూబ్, అఫ్రోజ్, కైలాష్, వెంకట్, అరుణ్, అక్కిల్, పవన్, చంద్రమౌళి, విశాల్, చంద్రశేఖర్, నాగరాజ్, ఏజెస్, జహీర్, సల్మాన్, అర్బాజ్, మోలీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తిరుమల్ నగర్ లో సుమారు 35 లక్షల వయ్యం తో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ ను గురువారం స్థానిక కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా కాలనీవాసులు మొదటి అంతస్తు కమ్యూనిటీహాలు ఏర్పాటు చేయాలని కోరారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే ప్రపోజల్ సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు నర్సింగ్ రావు, ఉమా రెడ్డి, అంజయ్య, ముత్యాలు, బాబు రావు, పండరి, మనోహర్, ముక్తార్, పద్మ, షేక్ ఆరిఫ్, మాధవన్, కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్య



నారాయణ, సంపత్ రావు, కిషోర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** ఎంపీ ఈటల సహకారం తో డివిజన్ లో త్వరలో అభివృద్ధి పనులు... పనులకు తగిన బడ్జెట్ ని మంజూరు చేసిన అధికారులకు కృతజ్ఞత తెలిపిన కార్పొరేటర్, స్థానికులు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారం తో నేరేడ్ మెట్ డివిజన్ లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్ మెట్ డివిజన్ లోని వాయుపురి కాలనీలో చాలా కాలంగా రోడ్లు దెబ్బతిని గుంతలుగా ఉండటంతో, అక్కడ కొత్తగా బిటి రోడ్లు వేయాలని గత రెండు రోజుల క్రితం జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ను కలిసి సమస్యలను తన ద్రుష్టి కి తీసుకు వెళ్లగా, వెంటనే స్పందించి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కు వ్రాసారు. గురువారం నేరేడ్ మెట్ డివిజన్ కు సంబంధించిన కొత్త ప్రతి పాదనలను ముఖ్యంగా 4,5 కాలనీల రోడ్లకు బడ్జెట్ ను మంజూరు చేయాలని కోరుతూ నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి స్థానిక కాలనీ సభ్యులతో కలిసి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. యాప్రాల్ పరిధిలో ప్రకృతి విహార్ నుండి స్వర్ణాంధ్ర వరకు స్వర్ణాంధ్ర నుండి గోల్ఫ్ లింక్స్ వరకు ఉన్న రెండు ఎస్ ఎన్ డి పి పనులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉండగా, ఇటీవల జోనల్



కమిషనర్ ఈ పనులను స్వయంగా పరిశీలించడం కూడా జరిగిందని, ఈ రెండు పనులను కూడా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటీవల మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డివిజన్ ప్రజా సమస్యలపై ప్రతిపాదించిన పనులకు సంబంధించి లేఖ ద్వారా, రోడ్లు, డ్రైనేజీ, తదితర పనులను పూర్తి చేసేందుకు బడ్జెట్ ను మంజూరు చేయడం శుభపరిమాణమని, డివిజన్ లోని ప్రజా సమస్యలను అధికారులు జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ ల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి అభివృద్ధి పనులకు బడ్జెట్ను మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొతపల్లి ఉపేందర్ రెడ్డి, బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షులు ఆదిత్య, శ్యామ్, ఆకారం సాయి, ఉత్తమ్, వాయుపురి కాలనీ అధ్యక్షులు రమేష్, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధి లక్ష్యం

### అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 5 (నినాదం):** అల్వాల్ డివిజన్ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. డివిజన్ లోని భారతి నగర్. లోతుకుంట సాయి నగర్ కాలనీలో22 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన సిసి రోడ్డు పనులకు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పనులకు కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కాలిని అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. అలాగే నాణ్యతతో త్వరగా పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు. కాంట్రాక్టర్ కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జి ఎస్ ఆర్ మూర్తి ,పద్మావతి ,జ్యోతి, మధుసూదన్ ,సూర్య ,నాగరాజు, ప్రశాంత్ ,లక్ష్మణ్ రావు, సూర్యప్రకాశ్ రెడ్డి ,భాస్కర్, స్వామి, అరుణ్ కుమార్ ,అరుణ ,గున్ని, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం అంటు కూల్చివేతలు

### ఘటన స్థలాన్ని సందర్శించిన కార్తీక్ రెడ్డి,స్వామిగౌడ్, జ్ఞానేశ్వర్

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 5 (నినాదం) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హిమాయత్ సాగర్ గ్రామంలో గురువారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. నార్సింగి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని హిమయాత్ సాగర్ గ్రామానికి తరలిస్తుదంతో గ్రామంలో ఆ కార్యాలయానికి వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్తులు సన్నాహాలు చేస్తులన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో షెటర్లను నిర్మించేందుకు పునాదులు వేసి నిర్మాణం చేస్తున్నారు ఈ విషయాన్ని. రాజేంద్రనగర్ జీహెచ్ ఎంసీ ర్యాలయంలో ఫిర్యాదు చేశారు దీంతో జీహెచ్ఎ ఎంసీ అధికారులు టౌన్లోనింగ్ అధికారులు గురువారం ఉదయం ఐదు గంటలకు తొలగివారు ఘటన స్థలాన్ని సందర్శించిన శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ కార్తీక్ రెడ్డి,



ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ దేవాలయం ఆవరణంలోని పునాదులను తొలగించడంపై తాను డిసీ సురేందర్రెడ్డిని సంప్రదించగా ఆయన ఎమ్మెల్యే ప్రకాశిగౌడ్ ఆదేశాల మేరకు తొలిగించామని తెలిపాడన్నారు. గ్రామస్తుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే తగదన్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామస్తులందరం కలిసి కట్టుగా పని చేస్తున్నామన్నారు దేవాలయ అభివృద్ధి కోసం తాము పాటుపడుతున్నామని తెలిపారు గ్రామంలో పెత్తనం చేయాలని చూస్తే రానున్న ఎన్నికల్లో ఓటమి కాయమని హెచ్చరించారు నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో కొందరు ఉద్దేశపూర్వకంగా చిచ్చు పెడుతున్నారని గ్రామస్తులు తీవ్రస్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు హిందువుల దేవాలయం అయినప్పటికీ ముస్లింలు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. బండ్లగూడ జాగిర్ పరిధిలో ఎన్ని అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండా వందల సంఖ్యలో చేపట్టిన కళ్ళు మూసుకున్న అధికారులు ఆలయం విషయంలో హత్తుసాన్ని ప్రదర్శించారని గ్రామస్తులు ధ్వజమెత్తారు అధికారులకు సిద్ద శుద్ధి ఉంటే అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని డిమాండ్ చేశారు.

## జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారు!

**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 5 (నినాదం) :** జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడి చేతి గుర్తు ఎత్తుకెళ్లారని అందుకే ఏసీ ఆపిల్ గుర్తుతో మీ ముందుకు వచ్చామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు గురువారం జగిత్యాల పట్టణంలోని దగ్గులమ్మ దేవాలయాన్ని సందర్శించి అనంతరం వార్డు ప్రచారం మొదలుపెట్టారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అధికారం లేకపోతే బతకలేని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన పరివారానికి కాంగ్రెస్ ముసుగేసి బీఫామ్ ఎత్తుకెళ్లారని అన్నారు. మున్సిపల్ పట్టణ ప్రజలు ఈ రంగులు మార్చే దొంగలను పసిగట్టి గట్టిగా బుద్ధి చెప్పాలని పిలిపించారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తు లభించకపోవడంతో నేరుగా మీ ముందుకి వచ్చి ప్రచారం చేస్తున్నారని అవకాశవాదానికి ఆత్మభిమానానికి మధ్య జరుగుతున్న ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐదు సంవత్సరాల్లో మునిసిపాలిటీని సర్వ నాశనం చేశారని 16 మంది కమిషనర్లను మార్చడంతో పాటు కోట్ల ప్రజాధనాన్ని లూటి చేశారని ఇదంతా ఎమ్మెల్యే కలసనలోనే జరిగిందని అన్నారు. కాంగ్రెస్ మూసిగేసుకున్న ఈ టీఆర్ఎస్ నాయకులను అటూ ఇటూ కానీ అభ్యర్థులను గమనించి ఓటు వేయాలని నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించి తన ఆత్మ అభిమానం వైపు నిలబడాలని కోరారు.

### సీఎం సభలో అస్వస్థతకు గురైన కార్పొరేటర్

## అభ్యర్థి సర్దార్ ధన్నాసింగ్‌కు తక్షణ వైద్య సాయం



**నిలకడగా ఆరోగ్య పరిస్థితి**

**కరీంనగర్, ఫిబ్రవరి 5(నినాదం) :** కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు హాజరైన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ 58వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సర్దార్ ధన్నాసింగ్ గురువారం సాయంత్రం అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని వెంటనే గమనించిన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, ధన్నాసింగ్‌ను తన స్వంత వాహనంలో చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బందితో దగ్గరుండి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం అంబులెన్స్ ఏర్పాటు చేసి కరీంనగర్లోని మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడిన వెలిచాల రాజేందర్ రావు, ధన్నాసింగ్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అస్వస్థతకు గురైన ధన్నాసింగ్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వెలిచాల రాజేందర్ రావును పలువురు కాంగ్రెస్ నాయకులు, ధన్నాసింగ్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వెలిచాల రాజేందర్ రావ్ తక్షణం స్పందించి మానవత దృక్పథం చాటుకోవడం విశేషం.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి

**ఎన్నికల అబ్జర్వర్ జితేంధర్ రెడ్డి, ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ మనోహార్**



**కరీంనగర్, ఫిబ్రవరి 5(నినాదం) :** నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోటి అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల అబ్జర్వర్ జితేంధర్ రెడ్డి, ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ మనోహర్ అన్నారు. 2 వ సాధారణ పురపాలక సంఘం ఎన్నికల నిర్వహణ లో భాగంగా కరీంనగర్ రెవెన్యూ గార్డెన్ లో గురువారం రోజు పోటి చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఖర్చుల నిర్వహణ పై అవగాహన సదస్సు జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అబ్జర్వర్ జితేంధర్ రెడ్డి, ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ మనోహర్ పాల్గొని 66 డివిజన్ల లో పోటి చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి ఖర్చుల నిర్వహణ పై సూధీర్ఘంగా వివరించి. దిశా నిర్ధేశం చేశారు. ఎన్నికల పారదర్శకత, నిష్పక్షపాతం, పరిమితులు, సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సంధర్భంగా అబ్జర్వర్ జితేంధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలో పోటి చేసే అభ్యర్థులు ప్రజాస్వామ్య బద్ధంగా మరిమితులకు లోబడి ప్రచార కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎన్నికల సంఘం నియమాలు, నిబంధనలను తప్పక పాటించాలని...నిబంధనలను ఉల్లంఘించచరాదని సూచించారు. లా అండ్ ఆర్డర్ కు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రచారం చేయాలన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పురపాలక ఎన్నికల్లో మహిళలు, యువకలు పోటిలో పాల్గొనడం చాలా సంతోషకర విషయమని తెలిపారు. కుల, మత, వర్గాలను రెచ్చగొట్టే విధంగా ప్రచారాలు చేయరాదని. ఒక అభ్యర్థి వ్యక్తిత్వాన్ని అసెస్ చేస్తూ. ప్రచారం చేయడం నేరం అన్నారు. దేవాలయాలు, చర్చిలు, మజీద్ లలో ప్రచారాలు, సమావేశాలు నిషేధం అన్నారు. పరిమితులకు లోబడి ఎన్నికల ఖర్చు చేయాలని ఖర్చు వివరాలను ఎన్నికల సంఘం కు సమర్పించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నామినేషన్, వాటి ఉపసంహరణ, అభ్యర్థుల ఖరారు తో పాటు పోలింగ్, కౌంటర్ ప్రక్రియకు తగిన ఏర్పాట్లు చేయడం అభినంధనీయం అన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో పూర్తైయ్యేలా అభ్యర్థులు సహాకరించాలని. నియమావళిని ఉల్లంఘించరాదని సూచించారు. ఈ సమావేశంలో టౌన్ ఏసిపి వెంకటరమణ, సీఐలు తిరుమల్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, డిసిపి బషిరొద్దిన్, రిటర్నింగ్ అధికారులు, పోటి అభ్యర్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి**
**కాంగ్రెస్ అంటే సంక్షేమానికి మారుపేరు.. ప్రణవ్**
**ఇంటింటి ప్రచారం**
**నిర్వహించిన నియోజకవర్గ ఇన్‌చార్జి**





**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం) :** కాంగ్రెస్ అంటే సంక్షేమానికి మారుపేరని,ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరింతగా గడప,గడపకు చేరవేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని 22,19,04 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎర్రం ఉషా సతీష్ రెడ్డి పొన్నగంటి శారద మల్లయ్య దేశం కోటి లకు మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు.ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను,వాటి ద్వారా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో ప్రజలకు వివరించారు.జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి నా బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆలోచించి ఓటు వేయండి..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే మూడు సంవత్సరాలు రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఆ తర్వాత కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తుందని సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వార్తలో ఉందని ఈ సందర్భంగా తెలిపారు. నిజాయితీపరులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చిందని ఖచ్చితంగా మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ప్రణవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి సంగతి నేను చూసుకుంటాను అని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

## ప్రచారంలో స్పీడ్ పెంచిన డాక్టర్ సురంజన్

**గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న టిఆర్ఎస్ నేత**
**ఆదరిస్తున్న వార్డు ప్రజలకు కృతజ్ఞతలు..**
**గెలిపించండి అభివృద్ధి బాధ్యత నాదే.. సురంజన్**





**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం) :** వైద్య వృత్తిని ఎంత దైవంగా భావించి పేద ప్రజలకు సేవ చేస్తున్నానో అంతే బాధ్యతతో వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని డాక్టర్ సురంజన్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం 16వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సురంజన్ మాట్లాడుతూ, 16వ వార్డు ప్రజలతో నాకు గత పదిహేను సంవత్సరాలుగా ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధాలు ఉన్నాయని వారి కష్టసుఖాలకు నేను అండగా ఉంటున్నానని భవిష్యత్తులో కూడా వారి బిడ్డగా వారికి సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని డాక్టర్ సురంజన్ తెలిపారు.

**జమ్మికుంట అభివృద్ధి టిఆర్ఎస్ హయాం లోనే జరిగింది ..**

జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే జరిగిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సారధ్యంలో రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తామని ఒక అవకాశం ఇచ్చి వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు. రోజురోజుకు వార్డులో తనపై ప్రజలు విశ్వాసం చూపిస్తున్నారని గెలుపే లక్ష్యంగా వారి ఆశీస్సులతో ముందుకు కొనసాగుతున్నానని తెలిపారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జిగా సిఎన్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం) :** జమ్మికుంట మున్సిపా లిటీ ఎన్నికల ఇన్చా ర్జిగా కాంగ్రెస్ పార్టీ నుండి సీ ఎన్ రెడ్డి నియమిస్తూ ఎఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరు గుతున్న కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల కు గాను కాంగ్రెస్ కమిటీ ఆధ్వ ర్యంలో మున్సిపాలిటీలకు కార్పొరేషన్లకు ఇన్చార్జిలను నియమిస్తూ ఎఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ సి ఎన్ రెడ్డి జమ్మికుంట మున్సిపాలిటీ కి కాంగ్రెస్ పార్టీ తరఫు న ఇన్చార్జిగా నియ మిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణ మే బాధ్యతలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చే యాలని అధిష్టానం ఆదేశాలు జారీచేసింది. కాగా సీఎన్ రెడ్డి స్వస్థలం వీణవంక మండలం బొంతుపల్లి కావడం విశేషం.

## భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**గొల్లపెల్లి ఎమ్మార్వో కార్యాలయం**
**ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్**



**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 5 నినాదం :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత. గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు ఇరిగేషన్ ట్యాంక్స్ సెన్సెక్స్ సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం జరిగిన బీూా మరియు ఈూా ల సమావేశంలో మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బి.ఎల్.ఓల పాత్ర కీలకమని చెప్పారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేయాలని మరియు వివరాలు సరిచూడాలన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలన్నారు. అనర్హుల పేర్లను నిబంధనల మేరకు తొలగించాలని సూచించారు. వయస్సు, చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫోటోలు మరియు ఆధార పత్రాలను పరిశీలించాలని తెలిపారు. ఫారమ్ 6, 7, 8లను సక్రమంగా స్వీకరించాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయాలన్నారు. డూప్లికేట్ నమోదులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. మొబైల్ యాప్‌ల ద్వారా డేటా అప్‌లోడ్ చేయాలన్నారు. పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అందరు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పట్టణ,గ్రామ మరియు వార్డు స్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువైనదని గుర్తు చేశారు. ఎన్నికల స్వచ్ఛతకు అందరూ సహకరించాలని కోరారు. బాధ్యతాయుతమైన పని విధానం అవసరమన్నారు. లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. తదనంతరం గ్రామాల్లోని చెరువుల యొక్క గణాంకాలు నీటి పారుదల శాఖ తో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ఉండేలా చూడాలని జిపివోలను ఆదేశించారు.ఈ సమావేశంలో గొల్లపెల్లి తహసీల్దార్ అబ్దుల్ మాజిద్, రెవెన్యూ సిబ్బంది, జీపివోలు, బి ఎల్ వో లు మరియు తదితరులు పాల్గొన్నారు



## ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక యువకుడి ఆత్మహత్య

**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం) :** జమ్మికుంట పట్టణం లోని రైల్వే స్టేషన్ సమీపంలో గల సుద్దాల శ్రీనివాస్(40) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కు టుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ పోషణ కోసం చేసిన అప్పులు తీరకపోవడంతో పాటు తరచూ గొడ వలు జరుగుతుం

### బండి సంజయ్ రాకతో

# బిజెపి నేతల్లో పెరిగిన జోష్..

**30 వ వార్డులో బిజెపి అభ్యర్థి బచ్చు శివకుమార్ విస్తృత ప్రచారం**
**కేంద్రం నిధులతో వార్డు రూపు రేఖలు మారుస్తా.. శివన్న**





**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ 30 వ వార్డు లో బిజెపి అభ్యర్థి బచ్చు శివకుమార్ విస్తృత ప్రచా రం నిర్వ హించారు. గురువారం కేంద్రమంత్రి బండి సంజయ్ రాకతో స్థానిక బిజెపి నేతల్లో జోష్ పెరిగింది. గురువారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించిన శివకుమార్ ఓటర్లతో ఒక్క అవకాశం ఇవ్వండి వార్డును అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ప్రచారం చేశారు. కేంద్ర నిధులతో భారీగా నిధులు తీసుకువచ్చి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. భారీ డప్పు చప్పుళ్ల మధ్య సుమారు 200 మంది కార్యకర్త లతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించగా వార్డు ప్రజలు సాదరంగా ఆహ్వానించి ఆయనకు మద్దతు ప్రకటించారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో 30వ వార్డు నుండి పోటీ చేస్తున్న తనకు కమ లం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలతో పాటు స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?

**కరీంనగర్ కు రూ.1400 కోట్లు విడుదల చేశానని చెప్పడం పెద్ద జోక్**
**రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు నయాపైసా ఇయ్యలే**
**కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా?**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, ఫిబ్రవరి 5(నినాదం) :** కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారు. అనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'నన్ను కోసినా నయాపైసా లేదు'అని పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. "రేవంత్ రెడ్డి . మీలో రోశం, పౌరుషం చచ్చిపోయిందా కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే. ఆ ట్రాప్ లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటా రా మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం"అని అన్నారు.కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్ ను తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయో మైనింగ్ కోసం మరో రూ.18 కోట్లు విడుదల చేసినా... ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని ఆరోపించారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజున బొమ్మకల్ అంబేద్కర్ విగ్రహంవద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. 6, 34 డివిజన్ల అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇయాళ కరీంనగర్ కు వచ్చారు. ఆయన ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేశారా మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.1500 కోట్లు తెచ్చిన. ఏయే పనులు చేశానో వివరాలతోసహా బుక్ లెట్ ప్రింట్ చేయించి ఇంటింటికీ పంపుతున్నా. మొన్నటికి మొన్న నీళ్ల కోసం రూ.134 కోట్లు తెచ్చిన. ఇదిగాకుండా కార్పొరేషన్ కు మరో రూ.50 కోట్లు తెచ్చిన. అన్నారు. ఇయాళ కరీంనగర్‌కు వచ్చిన రేవంత్ రెడ్డి వచ్చి బండి సంజయ్ 7 రూపాయలైనా తెచ్చాడా? అని అడుగుతున్నడ. నేను చేసిన అభివృద్ధి, తెచ్చిన నిధుల వివరాలన్నీ బుక్ లెట్ రూపంలో మీ ఇంటికి పంపుతున్నా. సచివాలయానికి పంపుతున్నా చదువుకోవాలి అన్నారు. అవినీతి కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని రేవంత్ రెడ్డి మమ్ముల్ని అడగడం ఆశ్చర్యంగా ఉంది. మా భుజం మీద తుపాకీ పెట్టి కాలుస్తామంటే ఆ ట్రాప్ లో పడటానికి మేం సిద్ధంగా లేం. రేవంత్ రెడ్డికి రోశం, పౌరుషం చచ్చిపోయిందా కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుం టున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి అన్నారు.

# కోదాడతో నాకు 30 ఏళ్ల అనుబంధం

**ఇక్కడి ప్రజల ఆశీర్వాదాలతోనే ఉన్నత పదవులు**
**కోదాడ ప్రజల రుణం తీర్చుకోలేనిది**
**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుంది**
**సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం):** కోదాడతో తనకు తన సతీమణి పద్మావతి రెడ్డికి 30 ఏళ్ల అనుబంధం ఉందని ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని నీటిపారుదల పౌరసరఫలాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. కోదాడలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.... కోదాడ ప్రజల ఆశీర్వాదాలు తోనే రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థానంలో ఉన్నానన్నారు. భవిష్యత్తులో కోదాడను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొస్తున్నాయనీ,స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారి ఇంత పెద్ద స్థాయిలో సన్న బియ్యం పంపిణీ జరుగుతోంది అన్నారు.రూ. 13,600 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో 3 కోట్ల 17 లక్షల మందికి ప్రతి నెలా 6 కిలోల ఉచిత సన్న బియ్యం అందిస్తున్నాం అని ఇది మా ప్రభుత్వ ల్యాండ్‌మార్క్ గేమ్ ఛేంజర్ స్కీమ్ అని ఉద్ఘాటించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, కుటుంబ సభ్యులను చేర్చే అవకాశం కూడా కల్పించలేదనీ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందనీ,ఎలాంటి పైరవీలు లేకుండా, రాజకీయాలు లేకుండా, పార్టీ భేదం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,మెరుగైన విద్య, వైద్య, మౌలిక వసతులు ప్రజలకు నేరుగా అందుతున్నాయని,ఈ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలవల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల స్పష్టమైన సానుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ తప్ప ఇతర పార్టీలకు ఓటేస్తే అది వృథా ఓటే అని,కాంగ్రెస్ కౌన్సిలర్లు, చైర్మన్‌లను గెలిపిస్తేనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పట్టణాలకు మరింత నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమవుతుందనీ స్పష్టం చేశారు.

**మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ ఖాయం...**
కోదాడ నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి,రూ.26 కోట్లతో కొత్త ఆసుపత్రి భవనం,సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు,రూ.200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, ఆధునిక బస్ స్టాండ్ & బస్ డిపో,కోదాడహైదరాబాద్ ఏసీ బస్ షటిల్, బాలాజీనగర్‌లో రూ.50 కోట్ల జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణం జరుగుతున్నాయినీ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, రామినేని శ్రీనివాసరావు, కందుల కోటేశ్వరరావు, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ప్రిన్సిపాల్ వి.వెంకటేశులు

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 5 ( నినాదం) :** డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం (7బి2బి2026) ఎస్వి డిగ్రీ కళాశాలలో నిర్వహించే జాబ్ మేళాను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి . వెంకటేషులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2023,2024, 2025, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు మరియు 2026 సంవత్సరంలో తృతీయ సంవత్సరం చదువుతున్న వారు తమ ఒరిజి నల్ సర్టిఫికెట్ తో పాటు బయోడేటాను తీసుకొని హాజరుకావాలని సూచిం చారు. ఇతర వివరాలకు ప్లేస్మెంట్ ఆఫీసర్ అశోక్ కుమార్ 9966 6279 69 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# సమన్వయంతో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**శాఖల వారిగా కేటాయించిన బాధ్యతలు నిర్వర్తించాలి**
**వైద్యసేవల కోసం సేఫ్‌హౌజ్ ఏర్పాటు చేయాలి**
**సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ఈ నెల 8న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో విధులు నిర్వహిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశిం చా రు. మంగళవారం ఐడిఓసి కార్యా లయంలో సీఎం పర్యటనకు చే యాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, దేవా దాయ, డిఆర్డీఓ, ఎక్సైజ్, ఆర్డ బ్ల్యూఎస్, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా శాఖల వారిగా నిర్వ ర్తించాల్సిన విధులపై దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం పర్య టనకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, శాఖల వారీగా కేటాయించిన బా ధ్యతలను వివరించారు. హెలి ప్యాడ్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కోటంచ, చెల్పూర్ రెండు హెలిప్యాడ్‌ల వద్ద అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం కొడవటంచలో సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే సభా ప్రాంగణం వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెల్పూర్‌లో పబ్లిక్ మీటింగ్ జరిగే ప్రాంతంలో ఆయుష్ ఆసుపత్రిలో సేఫ్ హౌస్, అలాగే మీటింగ్ ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి శాఖ హెలిప్యాడ్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైన చోట్ల బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ సీఎం కాన్వాయ్‌కు అవసరమైన వాహనాల ఏర్పాటు, సీఎం ప్రయాణానికి వినియోగించే వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు, అనుభవజ్ఞులైన డ్రైవర్ల నియామకం చేయాలని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ కొడవటంచ ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, వీఐపీల ప్రోటోకాల్, పురోహితుల నియామకం చేయాలని సూచించారు. కొడవటంచ ఆలయ ప్రాముఖ్యత తెలియజేసేలా వివరమైన నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో మన జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులకు సీఎం పర్యటన సమాచారం తెలియజేయాలని తెలిపారు. పబ్లిక్ మీటింగ్ ప్రాంగణంలో సైన్ బోర్డులు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది, వీఐపీ పాసులు, వాహన పాసుల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ శ్వేత, ఆర్టీసీ డిఎం ఇందు, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ దేశ సేవకు ఎంతో తోడ్పాటు అందిస్తుంది

**-ఏదుల సర్పంచ్ పరుశురాముడు**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం):** విద్యార్థి దశ దేశ సేవకు ఎంతోతోడ్పాటు అందిస్తుందని, గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఏదుల గ్రామ సర్పంచ్ పరుశురాముడు అన్నారు.వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో- ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 & 4ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు ఏదుల మండల కేంద్రంలో జరిగిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం గురువారం ముగిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏదుల గ్రామ సర్పంచ్ పరుశరాముడు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దామ్ సింగ్ ఏడు రోజులపాటు గ్రామంలో చేసిన ఎన్ఎస్-ఎస్ రిపోర్ట్స్ ను వివరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు మా గ్రామంలో ఏడు రోజులపాటు వివిధ రకాల సామాజిక, అవగాహనకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజల సామాజికచైతన్యం కోసం వాలంటీర్లు ముందడుగు వేయడంతో ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరిందని సూచించారు. వాలంటీర్లు ఏడు రోజులపాటు గ్రామంలోని రోడ్లు, వీధులనుశుభ్రపరచడం, వివిధ రకాల అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తేవడం సంతోషం అన్నారు. ఏడు రోజులపాటు సేవ చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకుసర్టిఫికెట్లు, మెడల్స్ తో సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్‌ముందుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఏడు రోజులపాటుగ్రామంలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, రోడ్లు, వీధులను శుభ్రపరచడం,బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, బహిరంగ మలవిసర్జన నిర్మూలన, సీజనల్‌వ్యాధులు, ప్లాస్టిక్ నివారణ, డ్రగ్స్ వినియోగం, గ్రామ సర్వే వంటి అనేకఅంశాలపై అవగాహన కల్పించడం గర్వకారణమని అన్నారు. విద్యార్థి దశ మంచి, చెడులను గుర్తించే స్థాయిలో ఉంటుందన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష



**కోదాడ, ఫిబ్రవరి 5 (నినాదం):** 2018లో అనంతగిరి మండలం పాలవరం తండా వద్ద స్కూల్ బస్సు ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పాలవరం తండాకు చెందిన ద్విచక్ర వాహనదారుడు భూక్య కోటేశ్వరరావు మరణించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అభియోగ పత్రాలను కోర్టుకు సమర్పించారు. కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం సాక్షాదారాలను పరిశీలించి నిర్లక్ష్యంగా బస్సు నడిపిన కోదాడ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ హుస్సేన్ కు ఏడాది జైలు శిక్ష రెండు వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## భూభారతి దరఖాస్తుల వెంటనే పరిష్కరించాలి

**-కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 5 (నినాదం):** భూభారతి కేసుల పరిష్కారంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం, కొత్తగూడెం శివారులోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. మండలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములపై తాసిల్దార్ తో విచారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి తనిఖీ చేసిన తర్వాత తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చట్ట ప్రకారం ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు, గతంలో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూముల లో సాగు చేసుకుంటున్న రైతులు, కౌలు రైతులు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించేందుకు తహసిల్దార్లు చొరవ చూపాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ తహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

## ముగిసిన సీఎం కప్ టోర్నమెంట్



**చింతపల్లి, ఫిబ్రవరి 5( నినాదం):** మండలంలోని కుర్మేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ గురువారం విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఎంఈఓ ఎన్. అంజయ్య, జీహెచ్ఎం అనంత రెడ్డి, స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య, మాజీ ఎంపీటీసీ కుంభం శ్రీశైలం,కోచ్‌లు ప్రకాష్ నారాయణ, కోటేష్,పీడీలు చంద్రయ్య, ఎల్లయ్య, రంగా నాయక్ పాల్గొన్నారు.

## బాల కుమారస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బాలకుమారస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో బాలకుమారస్వామి జాతర సందర్భంగా ఆమె పాల్గొని ఆలయ మరమ్మతుల పనులకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా సుమారు 5 లక్షల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలకుమారస్వామి జాతరకు రావడం సంతోషంగా ఉందని గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం, సీసీ రోడ్లు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని బాలకుమారస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆయా ప్రాంతాల గ్రామ సర్పంచులు ఉపసర్పంచులు గ్రామస్థులు,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుందాతనం మరిచి రౌడీ లాగా మాట్లాడిన సీఎం

**తెలంగాణ సాధకుడు కేసీఆర్ ఏ ఈ రాష్ట్రానికి జాతిపిత**
**మాజీ ఎంపీ బడుగుల మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు**



**మిర్యాలగూడ ఫిబ్రవరి 5 (నినాదం):** హుందాతనంతో ఉండవలసిన రేవంత్ రెడ్డి రౌడీ లాగా గూడూరు సభలో మాట్లాడడం ఆయన ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ వ్యాఖ్యలపట్ల నేను టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఒక్క రక్తం చుక్క చిందించకుండా అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతిపిత అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు పై విమర్శలు చేస్తే ప్రజలు సహించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావును తెలంగాణ ప్రాంతంలోని ఖమ్మంకు పంపిస్తున్నావుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పల్నాడుకు చెందిన వ్యక్తి కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ నేత సాధకుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయించడంతోనే ఈరోజు నువ్వు ముఖ్యమంత్రి అయ్యావని పరోక్షంగా రేవంత్ రెడ్డి చెప్పారు. నేను మాట్లాడితే రేవంత్ రెడ్డి పరువంతా పోతుందని నక్కజిత్తుల మారి నువ్వా నేనా ఒక్కసారి నువ్వు గుర్తు చేసుకోవాలని అన్నారు నువ్వు చంద్రబాబు కాలు మొక్క లేదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూనేను మాట్లాడితే నువ్వే ఇబ్బందుల ఫాలో అవుతావు నోటికి అడ్డుపద్దు లేకుండా మాట్లాడటం సరికాదనీ ప్రజలు క్షమించాలని అన్నారు. పైరవీలు బ్లాక్మెయిల్ తోనే కాలం గడుపుతున్నామని రేవంత్ అజ్ఞాని అని జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాడని అన్నారు. నీ మాటల వల్ల సీఎం పీఠం విలువ తగ్గిపోతుందని ఆ సీటు విలువలను కాపాడాలని అన్నారు. మీ హయాంలో ఒక్క నయా పైసా అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి అంతా బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని అన్నారు. పట్టణ ప్రజలను తప్పుదోవ పట్టించి ఇందిరమ్మ ఇస్తానని మోసం చేశామని మిర్యాలగూడ పట్టణ శివారు వరకు ఎలాంటి ప్రభుత్వ స్థలాలు లేవని అలాంటి సమయంలో పిచ్చి మాటలు మాట్లాడి ప్రజలను మభ్య పెట్టడం మానుకోవాలని ప్రశ్నించారు. జరగనున్న ఎన్నికల్లో మిర్యాలగూడ మున్సిపాలిటీ పై గులాబీ జెండా జండా ఎగిరేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువ నేత నల్లమోతు సిద్ధార్థ. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంపత్ కుమార్. వైస్ చైర్మన్ వీర కోటిరెడ్డి డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి. రాష్ట్ర నాయకులు నాగార్జున చారి నాయకులు హాథిరాం నాయక్. మల్లేష్ గౌడ్. చిర్రమల మల్లయ్య యాదవ్. తదితరులు పాల్గొన్నారు

## లాయర్‌ని హత్య చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి



**మిర్యాలగూడ ఫిబ్రవరి 5(నినాదం):** చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు, యువ మహిళా న్యాయవాది స్వప్న అమానుష హత్యను మిర్యాలగూడ బార్ అసోసియేషన్ తరుపున తీవ్రంగా ఖండిస్తు న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. హత్య చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బార్ కౌన్సెల్ ను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనీ, స్వప్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తు వారి కుటుంబ సభ్యులందరికీ మిర్యాలగూడ బార్ అసోసియేషన్ బాధ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి, కోశాధికారి గొడ్డటి సాయికుమార్ యాదవ్, సుదర్శనం రాంబాబు, లింగంపల్లి అంజయ్య, కోడిద సత్యనారాయణ, కర్ణం లింగయ్య, ధూపాటి మట్టయ్య, నరసింహారావు, వేణుగోపాల్, శ్రీదేవి, అలుగుబెల్లి స్వరాజ్యం, రాయారపు భాస్కర్, శీలం వీరేంద్ర నాయుడు, కందిబండ శ్రీనివాస్, బాలునాయక్, పెద్దమం కిరణ్, రంగారావు, మాతంగి సైదులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణలో జాగ్రత్తలు తీసుకోవాలి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం)** బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ విషయంలో అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశిం చారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో బ్యాలెట్ పేపర్ల ముద్రణ విషయంలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల వారిగా పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తుల వారిగా జాగ్రత్తగా చూసుకోవాలని, బ్యాలెట్ పేపర్ క్రమ సంఖ్య, నాణ్యత తదితర అన్ని అంశాలు జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు.అనంతరం వచ్చిన బ్యాలెట్ పేపర్లు స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచి సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పోలీస్ భద్రత కల్పించాలని సూచించారు.శుక్రవారం అన్ని మున్సిపాలిటీల పరిధిలో రెండవ దఫా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ సందర్భంగా శుక్రవారం సాయంత్రం వరకు పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచిం చారు. ఒకరోజు శిక్షణ కార్యక్రమం అన్ని వసతు లతో పకడ్బందీగా నిర్వహించాలని సూ చించారు. ఓటర్లందరికీ బి.ఎల్.ఒలు వార్డు ఆఫీసర్ల ద్వారా ఓటరు స్లిప్పులు అందజేయాలని, పంపిణీ ప్రక్రియ ఫిబ్రవరి 8 లోపు పూర్తి చేయాలని ఆదే శించారు. అభ్యర్థులకు వాహనాల అనుమతి మున్సిపల్ కమిషనర్ల ద్వారా జరగా లని, అదేవిధంగా సమావేశాలు, ర్యాలీలకు పోలీస్ అధికారుల నుంచి అనుమతి తీసు కోవాల్సి ఉంటుందన్నారు.అదనపు కలె క్టర్ యాదయ్య, మున్సి పల్ కమిషనర్లు, ఎంపీడీఓలు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## చండూరు అభివృద్ధి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యం

**-డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత**



**మునుగోడు, ఫిబ్రవరి 5 (నినాదం):** మునుగోడు నియోజకవర్గ. చండూరు మున్సిపాలిటీలో, నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చండూరు పట్టణంలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుంది అని అన్నారు.మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పక్షాన ఉన్నారని, చండూరు అభివృద్ధి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్య మని తెలిపారు.ఇప్పటికే చండూరు మున్సిపాలిటీలో డబుల్ రోడ్డు నిర్మాణం, వీధిలైట్లు, డ్రైనేజీ మొత్తం 30 కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరో 15 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలియజేశారు.పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదని, అభివృద్ధి శూన్యమని అన్నారు.బీసీ, ఎస్టీ,ఎస్సీ మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.సంక్షేమ పథకాలు సన్న బియ్యం, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందుతున్నాయని అన్నారు.

## అయ్యప్ప ఆలయంలో శతాధిక కలశ పూజ



**కమలాపూర్ ఫిబ్రవరి 5 (నినాదం):** కమలాపూర్ మండల కేంద్రంలో గల అయ్యప్ప ఆలయ తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రధాన పూజారి ఇందూర్తి జానకి రామారావు శర్మ,,మండ లేముల దుర్గా ప్రసాద్ శర్మ, ,ఎలబాక కృష్ణ శర్మ ,వేదపండితుల సమక్షంలో ఆలయ ప్రాంగణంలో గురువారం శతాధిక కలశ పూజ, గణపతి హోమం, ఘటాభిషేకాల,పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద కార్యక్ర మాన్ని దాత మౌటం కుమారస్వామి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ల అశోక్ గౌడ్,భూపతి శివశంకర్, శింగిరికొండ యుగంధర్ , పల్లె నరేందర్ రెడ్డి, రామగిరి శ్రీధర్, మౌటం కుమారస్వామి, జడల సాంబయ్య, మాటేటి రాజేశం, జక్కు కృష్ణమూర్తి గౌడ్, నంగునూరి సాగర్ బాబు,కొండ నరేష్, పెండ్యాల చంద్రారెడ్డి,అపరాధి సుధాకర్ ,ఎండపెల్లి మల్లారెడ్డి,మౌటం శ్రీనివాస్, పల్లపు రవి, వేముల హరికృష్ణ, నిమ్మటూరి శ్రీరామ్ శర్మ ,పెండెం సురేందర్ శర్మ ,తుమ్మ మనోజ్, దిడ్డి శ్రవణ్ విలాసాగరం వీర స్వామి గౌడ్,మండల వెంకటస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి ఐదుగురి సస్పెన్షన్

**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 5 నినాదం :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్టీ కార్యకర్తలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని అయిదుగురుని బి.ఆర్.ఎస్ నుండి సస్పెండ్ చేసినట్లు పట్టణ పార్టీ అధ్యక్షులు బోవనగిరి దేవేందర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు వారి వివరాలు ఇలా ఉన్నాయి.బొజ్జ సైదులు. 4వ డివిజన్.బీపంగి కిరణ్.14 వ డివిజన్.కొంగర సైదులు 19 డివిజన్. చిలువేరు నాగరాజు 35 డివిజన్.5,వీరమళ్ళ భాస్కర్ 37 డివిజన్. సస్పెండ్ చేశామని తెలిపారు. వారికి నేటి నుండి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ జెండాను పార్టీకి సంబంధించిన వాడినట్లయితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.వీరిని దీ=ా పార్టీ నుండి బహిష్కరిస్తున్నాము... నేటి నుండి వీరికి దీ=ా పార్టీ తో ఎటువంటి సంబంధం ఉండబోదని తెలియచేస్తున్నాము.


## ఖానాపురంలో దోమల నివారణకు చర్యలు



**కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం):** ఖానాపురం గ్రామంలో సర్పంచ్ లాజర్ ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో డెంగ్యూ మలేరియా ఒంటె వేదన సగకుండా కాలువలో దోమల మందు పిచికారి చేయిస్తున్నా మన్నారు. మన ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని గ్రామస్తులకు సర్పంచ్ సూచించారు. మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, వార్డు మెంబర్ శ్రావణి నాగేంద్రబాబు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# రైతులతో చెలగాటమాడుతున్న ఫర్టిలైజర్ దుకాణదారులు






**మహాదేవపూర్ ఫిబ్రవరి 5, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో డూప్లికేట్ క్రిమిసంహారక మందులు అమ్ముతూ ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులతో చెలగాటమాడుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా మండలంలోని కొంతమంది ఫెర్టిలైజర్ దుకాణదారులు బి ఏ ఎస్ ఎఫ్ కంపెనీకి చెందిన ఎక్స్ ఫోనస్ అనే క్రిమిసంహారకమందును రైతులు మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో కొనుగోలు చేశారు. ఆ క్రిమిసంహారకమందు మిర్చి పంటపై పిచికారి చేయగా అది పని చేయలేదని దాంతో టీవీ సోమవారం డబ్బా పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే అది స్కాన్ కావడం లేదని, మరోచోట తీసుకున్న అదే క్రిమిసంహారక మందు డబ్బాను స్కాన్ చేస్తే స్కాన్ అవుతుందని తెలిపారు. ఒరిజినల్ కు బదులు డూప్లికేట్ ఎక్స్ ఫోనస్ క్రిమిసంహారకమందును ఫర్టిలైజర్ దుకాణాదార్లు తమకు విక్రయించారని వారు గత నెల 27న వ్యవసాయ శాఖ ఏవో సుప్రజ్యోతికి ఫిర్యాదు చేశారు. రైతులు ఫిర్యాదు చేసిన ఆ అధికారి మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఏవో కు రైతులు ఫోన్ చేసి తమ ఫిర్యాదు పై దర్యాప్తు జరిపారా మేడం అని అడిగితే దర్యాప్తు జరుపుతా అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పినట్లు వారు వివరించారు. రైతులకు ఫర్టిలైజర్ దుకాణదారులు డూప్లికేట్ క్రిమిసంహారక మందులను విక్రయిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం పట్టి పట్టనట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రైతులకు న్యాయం చేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు దుకాణదారులతో కుమ్మక్కై మామూళ్ల మత్తులో తూగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు ఫిర్యాదు చేసి పది రోజులైనా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.




**రెండు రోజులు న్యూస్ ఆపండి**
డూప్లికేట్ క్రిమిసంహార మందులపై నినాదం మహాదేవపూర్ వ్యవసాయ శాఖ ఏవో సుప్రజ్యోతి నీ ఫోను ద్వారా వివరణ కోరగా రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిల్లు పై ఉన్న లాట్ నెంబర్లు కరెక్ట్ గానే ఉన్నాయని కానీ ఒక రెండు రోజులు ఈ న్యూస్ ను ముద్రించకుండా ఆపండి అనటం గమనార్హం.

# ప్రజాసేవే లక్ష్యం.. పదవికాదు ముఖ్యం



## స్వతంత్ర అభ్యర్థిగా కారంగుల శ్రావణ్ కుమార్

### నీతిగల నేతకు 17 వార్డు ప్రజల మద్దతు



15 ఏళ్ల ప్రజాసేవ అనుభవంతో, రాజకీయ అన్యాయాలపై పోరాడుతూ 17వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా కారంగుల శ్రావణ్ కుమార్ ఎన్నికల బరిలోకి దిగారు.పార్టీలు మోసగించినా,పదవులు లేకున్నా ప్రజా సమస్యలపై ప్రశ్నించటంలో ముందున్నారు.అధికారం కోసం కాదు వార్డు అభివృద్ధికోసం వస్తున్నానని, మీ బిడ్డగా ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన డివిజను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

– చెన్నూరు, ఫిబ్రవరి 5 (నినాదం)

చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కారంగుల శ్రావణ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చారు. గత 15 ఏళ్లుగా ప్రజా క్షేత్రంలో కొనసాగుతూ వార్డు ప్రజలకు సేవలందిస్తున్న ఆయన, పార్టీ రాజకీయాల కారణంగా ఈసారి స్వతంత్రంగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

మొదట బీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన శ్రావణ్ కుమార్‌కు టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి చివరకు ఇతరులకు కేటాయించారని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి అప్పట్లో ఆ అభ్యర్థిని గెలిపించినప్పటికీ, అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అయితే అక్కడ కూడా బీఫామ్ దక్కకపోవడంతో, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు.ప్రస్తుతం పార్టీల్లో డబ్బులు ఉన్నవారికే టికెట్లు కేటాయిస్తున్నారని, నిజాయితీగా పని చేసిన కార్యకర్తలకు న్యాయం



జరగడం లేదని ఆయన విమర్శించారు. వినాయక చవితి, దుర్గామాత ఉత్సవాలు, మంగలి బజార్, లక్ష్మీ దేవరా వాడలలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించినట్లు శ్రావణ్ తెలిపారు. కొంతమంది రాజకీయ స్వార్థంతో తన ప్రచారాన్ని అడ్డుకుంటున్నారని, లక్ష్మీ దేవరా కాలనీలో ప్రచారానికి సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.

అయినప్పటికీ 17వ వార్డు ప్రజల మద్దతు తనకే ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా బ్యాట్ గుర్తుతో పోటీ చేస్తున్న తనకు, ప్రజలు అమూల్యమైన ఓటుతో ఆశీర్వదించాలని కారంగుల శ్రావణ్ కుమార్ కోరారు.




# మార్పుమొదలైంది..గెలుపు డిసైడైంది



## అందరి చూపు నాగుర్ల ప్రేమ్ సాయి వైపే. 21వ వార్డు ప్రజల అవధులులేని ఆదరణ ఆకట్టుకుంటున్న ఇంటింటిప్రచారం

**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో రాజకీయ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగుర్ల ప్రేమ్ సాయి విస్తృత ప్రచారంతో ముందుకు సాగుతూ ప్రజల ఆదరణ పొందుతున్నారు. గురువారం తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకొని ప్రచారానికి శ్రీకారం చుట్టిన ప్రేమ్ సాయి, జమ్మికుంట పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న వాణిజ్య సముదాయంలో గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులు ఆయనను ఆత్మీయంగా పలకరిస్తూ ఆశీర్వదించారు.

ప్రేమ్ సాయి మాట్లాడుతూ... వార్డు ప్రజలు ప్రేమతో తనను ఆదరిస్తూ కచ్చితంగా ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇవ్వడం ఎంతో ఉత్సాహాన్నిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుం దని, భవిష్యత్తులో వార్డు అభివృద్ధి చెందాలన్నా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తించారని చెప్పారు. అందుకే చెయ్యి గుర్తుకు ఓటు వేసి మద్దతు తెలుపుతామని ప్రజలు హామీ ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రచారంలో





మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని సంఘీభావం తెలపడం ఆనందంగా ఉందని ప్రేమ్ సాయి అన్నారు.

### ప్రణవ్ బాబు ఆశీస్సులతో...

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని ప్రేమ్ సాయి తెలిపారు. వార్డు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి, వారి సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. 21వ వార్డులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అందరూ ఆశీర్వదించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిస్వార్థ ప్రజాసేవలో చందా రాజు

## 30వ వార్డు ప్రజల శ్రేయస్సే ధ్యేయం

## ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి



**జమ్మికుంట,ఫిబ్రవరి 5 (నినాదం):** పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా గుర్తింపు పొందిన చందా రాజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. 2006 నుంచి 2015 వరకు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చందా రాజు, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అందు బాటులో ఉంటూ సేవలందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే పెద్దన్నగా వార్డు ప్రజల మనసులు గెలుచుకున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో 30వ వార్డు జనరల్ కేటాయింపు నేపథ్యంలో బరిలోకి దిగిన ఆయన, ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తూ అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజల ఆశీర్వాదం కోరుతున్నారు.

ప్రజలు సైతం "మా కౌన్సిలర్ నువ్వే" అంటూ ఆయనకు భరోసా ఇస్తున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ మున్సిపల్ సమావేశాల్లోనూ తన గళాన్ని వినిపించిన నాయకుడిగా చందా రాజు ప్రత్యేక గుర్తింపు పొందారు. అన్ని వర్గాల ప్రజలు నివసించే 30వ వార్డు నుంచి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# 20వ వార్డు ప్రజల చూపు ఒగ్గు రమేష్ వైపు



ప్రచారంలో దూసుకెళ్తున్న యువనేత

ఒక్క అవకాశం... అభివృద్ధి చేసి చూపిస్తా .

సంక్షేమం కావాలంటే కాంగ్రెస్ గెలవాలి : రమేష్

**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, యువ నాయకుడు ఒగ్గు రమేష్ విస్తృత ప్రచారంతో ముందుకు సాగుతున్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడప ప్రచారం నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా ఒగ్గు రమేష్ మాట్లాడుతూ, 20వ వార్డు ప్రజలు చైతన్యవంతులని, ఒకసారి నమ్మితే ప్రాణం పెట్టి ఆదరిస్తారని అన్నారు. అలాంటి ప్రజలు తొలిసారిగా తనకు మద్దతు తెలుపుతూ ఆశీర్వదించడం ఆనందంగా ఉందని తెలిపారు. వార్డు అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేయడం అవసరమని, అప్పుడే సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందుతాయని రమేష్ స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నా యని, రాబోయే రోజుల్లో తనను గెలిపిస్తే అర్హులైన నిరుపేదలకు పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "ఒక్క అవకాశం ఇవ్వండి... 20వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా" అని ఆయన ప్రజలను కోరారు. గడపగడప ప్రచారంలో కాలనీ ప్రజలు రమేష్‌ను ఆత్మీయంగా పలకరిస్తూ తమ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇవ్వడం విశేషం. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ జగదీశ్వర్ రెడ్డి, నాయకులు దయ్యాల సుధాకర్, అమ్ము వెంకటేష్, నవీన్‌తో పాటు సుమారు వంద మంది మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# దాతృత్వం కలిగిన నాయకుడు చంటిబాబు



నిత్యం వార్డు ప్రజలలో ఉండే నేత

సమస్య ఏదైనా తనదైన శైలిలో పరిష్కారం

ఎలుగూరి అలివేలును భారీ మెజారిటీతో గెలిపించండి.

ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర టూరిజం అభివృద్ధి కమిటీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 5 ( నినాదం) :** దాతృత్వం కలిగిన నాయకుడు ఎలుగూరి చంటి బాబు అని ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర టూరిజం అభివృద్ధి కార్పొ రేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని 22 వార్డులో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వార్డు ప్రజలలో ఉంటూ సమస్య ఏదైనా తనదైన శైలిలో సాయం చేస్తూ వార్డు ప్రజల విశ్వాసాన్ని పొందారని తెలిపారు. ఆయన సతీమణి అలివేలు కౌన్సిలర్ గా వార్డులో మరిన్ని అభివృద్ధి పనులను కొనసాగించాలంటే ఆమెను కౌన్సిలర్‌గా గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో మినీ ట్యాంక్బండ్ పనులు ఎక్కడ వేసిన గొంగళి మాదిరిగా తయారైందని విమర్శించారు. 48 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఎవరెన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపును ఆపలేరని అన్నారు.



NINADAM CINEMA

## శ్రీచిదంబరం గారు..

# ఓ మంచి కథ

వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్‌రత్నం దర్శకుడు. చింతా వినీషారెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి నిర్మాతలు. ఫిబ్రవరి 6న వంశీ నందిపాటి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఆ వేడుకకు నటి, నిర్మాత నిహారిక హాజరయ్యారు. మనసులోతుల్లో నుంచి పుట్టిన కథలే గొప్పవి అని ఆమె అన్నారు.ఇలాంటి కథలకు తప్పకుండా ఆదరణ లభిస్తుందని అన్నారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787